నవతెలంగాణ 1

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట

గురువారం 02 మార్చి 2023

డీఎస్పీ భీమ్‌రెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ-అమీన్‌పూర్

శాంతిభద్రతల పరిరక్షణలో పటాన్‌చెరు డీఎస్పీ భీమ్‌రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి, కమిషనర్ సుజాతలు అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ సమావేశానికి హాజరైన పటాన్‌చెరు డీఎస్పీ భీమ్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాండురంగారెడ్డి, కమిషనర్ సుజాత మాట్లాడుతూ.. పటాన్‌చెరు డివిజన్ వ్యాప్తంగా క్రైమ్ రేట్‌ను తగ్గించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఎంత రాత్రి పూట సమస్య ఉందని ఫోన్ చేసినా.. అందుబాటులోకి వచ్చి సమస్యను పరిష్కరిస్తారని కొనియాడారు.

పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, మోడీ ప్రభుత్వ లో అచ్చేదినాలు వస్తాయని చెప్పి సచ్చే దినాలు తెచ్చారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ అన్నారు. గృహ అవసర వంట గ్యాస్ సిలిండర్ ధర మళ్లీ రూ.50, 19 కిలోల కమర్షియల్ సిలిండర్ పై రూ. 350, 50 పెంచి సామాన్యులపై మరోసారి కేంద్ర బీజేపీ ప్రభుత్వం భారం మోపిందని, వెంటనే పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని జయరాజు డిమాండ్ చేశారు. కేంద్రం అన్ని రకాల ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోందన్నారు. ఇది బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని విమర్శించారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన, పిల్లల ఫీజులు, హాస్పిటల్ ఖర్చులు, బీజేపీ ప్రభుత్వ హయాంలో దారుణంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని విమ ర్శించారు. కార్పొరేట్ కంపెనీల మోజులో పడి బీజేపీ ప్రభుత్వం గతంలో గ్యాస్ పై ఇచ్చిన సబ్సిడీని పూర్తిగా ఎత్తివేసిందన్నారు. ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేదంటే సీపీఐ (ఎం)తోపాటు ఇతర ప్రజా సంఘాలు, పార్టీలను కలుపు కొని ఉద్యమిస్తామని హెచ్చరించారు.

గ్యాస్ మంట



- డొమెస్టిక్ సిలిండర్‌పై రూ.50, కమర్షియల్‌పై రూ.350 పెంపు
- మండుతున్న నిత్యవసరాల ధరలు
- గ్యాస్ ధర పెంపుతో పేదలు, మధ్య తరగతి కుదేలు
- మోడీ పాలనలో సామాన్యులపై భారాలు.. సంపున్నులకు వరాలు
- అచ్చే దినాలు కాదు.. సచ్చే దినాలొచ్చాయి
- గ్యాస్ ధర పెంపుపై మండిపడుతున్న విపక్షాలు

'గ్యాస్ ధరలు మండిపోతున్నాయి. మోడీ పాలన సామాన్యులపై భారాలు...సంపన్నులకు వరాలు అన్నట్లుగా సాగుతోంది. ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరను మోడీ మరో సారి భారీగా పెంచారు. నిత్యవసరాల ధరలు అకాశానంటాయి. గ్యాస్ ధరలూ మండిపోతుండడంతో పేదలే కాదు మధ్య తరగత ప్రజలు సైతం తల్లడిల్లిపోతున్నారు. గృహా, వాణిజ్య సిలిండర్లపై ధరలు పెంచడంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలపై కోట్లాది రూపాయల భారాలు పడనున్నాయి. పెంచిన ధరల్ని తగ్గించాలని సీపీఐ(ఎం), బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.'

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్యాస్ ధరల్ని మరోసారి పెంచింది. గృహా, వాణిజ్య అవసరాలకు వినియోగించే సిలిండర్ల ధరల్ని భారీగా పెంచింది. పెంచిన ధరలు బుధవారం నుంచే అమల్లోకి రానున్నాయి. గృహా అవసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ పై రూ.50.19, కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ.350.50 చొప్పున పెంచారు. పెంచిన ధరలతో డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.1155కు చేరింది. ఎనిమిదేళ్లల్లో గ్యాస్ సిలిండర్ ధర మూడింతలు పెరిగింది. ఇప్పటికే గ్యాస్ ధరలు విపరీతంగా పెంచారు. పెట్రోల్, డీజీల్ ధరలు కూడా రోజూ పెరుగుతునే ఉన్నాయి. నిత్యవ సరాల ధరలు కూడా ఆకాశానంటి సామాన్యులు ఉప్పు, పప్పుకొనాలంటేనే జంకుతున్న పరిస్థితి నెలకొంది. మళ్లీ గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెంచడంతో వంట గదిలో సిలిండర్ వెలిగించాలంటేనే మహిళలు భయపడే పరిస్థితి వచ్చింది. మెదక్ జిల్లాలో లక్షా 71 వేలా 361 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిల్లో 86396 గృహా వినియోగి కనెక్షన్లు కాగా 35327 వాణిజ్య కనెక్షన్లు ఉన్నాయి. 16271 ఉజ్వల కనెక్షన్లున్నాయి. సంగారెడ్డి జిల్లాలో 5 లక్షలా 66 వేలా 858 గ్యాస్ కనెక్షన్లున్నాయి. వీటిల్లో 2 లక్షలా 40 వేల వాణిజ్య కనెక్షన్లున్నాయి. సిద్దిపేట జిల్లాలో 4.57 లక్షల గ్యా స్ కనెక్షన్లున్నాయి. వీటిల్లోనూ 1.50 లక్షల వరకు వాణిజ్య కనెక్షన్లున్నాయి.


ఉమ్మడి జిల్లాలో నెలకు రూ.100 కోట్ల భారం..

గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఉమ్మడి మెదక్ జిల్లా వినియోగదారులపై నెలకు సగటున రూ.100 కోట్ల మేరకు అదనపు భారం పడనుంది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 425327 వాణిజ్య గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఫాస్ట్‌ఫుడ్, టిఫిన్ సెంటర్స్, హెూటళ్లు, టీ స్టాల్స్, మిర్చి, పానీపూరీ ఇంటి చిరువ్యాపారులతో పాటు కంపెనీలు, వాణిజ్య అవసరాలకు కమర్షియల్ సిలిండర్లు వినియోగిస్తున్నారు. సగటున నెలలో ఆరు సిలిండర్లు వినియగించినా ఒక్కో సిలిండర్‌పై రూ.350 చొప్పున లెక్కిస్తే రూ.89.31 కోట్ల అదనపు భారం పడుతుంది. కొందరు నెలకు 10 సిలిండర్లు కూడా వినియోగిస్తున్నారు. అంటే ఈ భారం ఇంకా పెరిగే అవకాశముంది. అలాగే 770492 గృహా కనెక్షన్లున్నాయి. వీరు కూడా నెలకో సిలిండర్ వినియోగిస్తారు. అంటే పెరిగిన ధర రూ.50.19 చొప్పున నెలకు 3.86 కోట్ల మేరకు అదనపు భారం పడుతుంది. ఇలా వాణిజ్య, గృహా సిలిండర్ల వినియోగదారులపై సగటున నెలకు రూ.100 కోట్లకుపైనే అదనపు భారం మోపబడింది. గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగినందున వాటి ద్వారా తయారయ్యే ఆహార పదార్థాలు, ఇతర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగే అవకాశముంది. ఆ రూపాన కూడా ప్రజలపై అదనపు భారాలు పడనున్నాయి.

సామాన్యులకు కట్టెల పొయ్యే దిక్కు..

సామాన్య ప్రజలు ఇప్పటికే గ్యాస్ వినియోగాన్ని తగ్గించారు. గ్రామీణ ప్రాంతాల్లో కొట్టెల వాడకం పెరిగింది. పట్టణాల్లోనూ కట్టెలు, ఇతర వంట చెర్కును వినియోగిస్తున్నారు. గ్యాస్ వంట గదిలో వెలిగించాలంటే భయపడుతున్నారు. పేదలు వాడకమే మానేస్తుండగా మధ్య తరగతి వాళ్లు పొదుపుగా వాడుతున్నారు. పలు మార్లు వంటలు చేయడం కాకుండా ఒకటి రెండు సార్లకే పరిమితమవుతున్నారు. పల్లెల్లో కట్టెల కోసం మహిళలు అడవులకు వెళ్తున్న దృశ్యాలు ఇప్పటికే జిల్లాలో కనిపిస్తున్నాయి. ఇట్లనే ధరలు పెరిగితే గ్యాస్ బండల్ని మూలన పడేయకతప్పదంటున్నారు. చిరువ్యాపారులు సైతం వ్యాపారాలు సాగక ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ ధరలు పెరిగినందున వ్యాపారాలు చేయలేక కూలీనాలి చేసుకోవాల్సి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలి



ధరలు పెంచుతున్న బీజేపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు. గ్యాస్ ధరలు ఎన్నడూ లేనంతగా పెంచారు. రూ.450 ఉన్న సిలిండర్ ధర రూ.1155 చేసింద్రు. మోడీ పాలనలో ప్రజల ఆదాయాలు తగ్గగా ఆయన స్నేహితుల ఆస్తులు మాత్రం వేల రెట్లు పెరిగాయి. బీజేపీకి ప్రజల గురించి ఆలోచించే ఉద్దేశం ఉండదు. మతం, కులం కొట్లాటలు తప్ప. సామాన్యులను రోడ్డున పడేశాలా ధరల్ని పెంచుతున్న బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి.

- జగ్గారెడ్డి, ఎమ్మెల్యే సంగారెడ్డి

మహిళా దినోత్సవ కానుకగా గ్యాస్ ధర పెంపు



మహిళా దినోత్సవ కానుకగా ప్రధాని మోడీ గ్యాస్ ధరల్ని పెంచారు. మహిళ పట్ల ఏ మాత్రం గౌరవం ఉన్నా పెంచిన గ్యాస్ ధరల్ని వెంటనే తగ్గించాలి. మేఘాలయ, త్రిపుర ఎన్నికల కోసం సిలిండర్ ధర పెంచుకుండా ఆపి పోలింగ్ అయిపోగానే ధరల్ని విపరీతంగా పెంచారు. అదాని, అంబానీలకు సేవ చేయడం తప్ప ప్రజల్ని పట్టించుకునే చిత్తశుద్ధి బీజేపీకి లేదు. కేంద్రం పెంచిన ధరల్ని భరించలేని పరిస్థితిలో ప్రజలున్నారు. కూలినాలి చేసుకునే వాళ్లకు ధరల భారాలు భరించే శక్తిలేదు. మహిళాగ్రహానికి బీజేపీ వచ్చే ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయం.

- చింత ప్రభాకర్, చేనేత సంస్థ చైర్మన్

ధరల నియంత్రణలో మోడీ విఫలం



మోడీ అధికారంలోకి వచ్చాక ధరల నియంత్రణను గాలికొదిలేశారు. ఎనిమిదేళ్ల పాలనలో అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ముఖ్య ంగా నిత్యవసరాల ధరలు భరించే పరిస్థితిలేదు. గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ తన స్నేహితులైన అదాని ఆస్తుల్ని పెంచుతున్నారు. ప్రజలపై భారాలు మోపి అదాని, అంబానీ ఆస్తుల్ని పెంచడం తప్ప మోడీ ప్రభుత్వం చేసిం దేమీలేదు. పెంచిన గ్యాస్ ధరల్ని వెంటనే తగ్గించాలి. అంతర్జాతీయంగా చమురు ధరలతో సంబంధం లేకుండా గ్యా స్, పెట్రోల్, డీజీల్ ధరల్ని పెంచుతున్న బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పాలి.

-మల్లేశం, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మెదక్

నేడు జిన్నారానికి ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారానికి గురువారం పటాన్చెరు నియోజకవర్గ శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రామన్నట్టు బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నాయి కోటి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిన్నారం రైతు వేధిక వద్ద నిర్వహించ తలపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముభరక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరవుతున్నట్టు చెప్పారు. అలాగే జంగం పెట్ గ్రామంలో హెచ్ఎండిఏ ల్యాండ్ అలాట్ మెంట్ సర్టిఫికెట్‌లు పంపిణీ చేస్తారన్నారు. ఆయన వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్,టీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్‌లు పాల్గొంటారన్నారు. కాబట్టి సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, మండల ప్రజలను వివిధ గ్రామాల ప్రజా ప్రతి నిధులుఅధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలనిన్నారు.



అంగన్వాడీలతో వెట్టి చాకిరీ

నవతెలంగాణ-జహీరాబాద్

అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం ఆరోపించారు. జహీరాబాద్ పట్టణంలోని ఐసిడిఎస్, సిడిపిఓ కార్యాలయం ఎదుట బుధవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిర్లక్ష్యం వహిస్తున్నాయని, చిన్నచూపు చూస్తున్నాయని తక్షణమే ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన్నారు. పెన్షన్, రూ.5లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన బడ్జెట్‌ను పెంచాలని, పెండింగ్ టీఏ డీఏలు, హౌస్ రెంట్స్ ఇవ్వాలన్నారు. బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ను పట్టించుకోకుండా బడ్జెట్‌ను తగ్గిస్తూ పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. అందులో భాగంగానే కనీస వేతనాలు అమలు చేయకుండా, పెన్షన్ ఇవ్వకుండా, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వకుండా, టిఎడిఎలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. గ్రామాల్లో లక్షలాదిమందికి ఉపయోగపడుతున్న అంగన్వాడి సెంటర్‌ను బలోపేతం చేయాల్సింది పోయి బలహీనపరచడం సరైన నిర్ణయం కాదన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వారి డిమాండ్లు పరిష్కారం చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు శోభ, నాయకులు గౌరమ్మ జగదాంబ నాగమణి విజయలక్ష్మి చంద్రకళ రెహన, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని గంగారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం మంగళవారం భూమి చేశారు. ఈ సందర్భంగా యువజన సంఘం అధ్యక్షులు సంపత్, సత్యం మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దళితులకు సమానత్వం కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఎద్దేవా చేశారు. దళితులంరూ తమ హక్కుల కోసం అంబేద్కర్ స్ఫూర్తితో పోరాడి సాధించుకోవాలన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు.



సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ సూచించారు. బుధవారం చాల్కి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మోటార్ వాహన చట్టం, లైసెన్స్ తప్పనిసరి, పోక్సో చట్టం గురించి వివరించారు. సెల్‌ఫోన్ కొత్త యాపులతో తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త ఉండాలని.. విద్యార్థులకు అవగాహన కల్పించారు. టెన్త్ విద్యార్థులు ప్రత్యేక తరగతులతో మంచిగా చదువుకోవాలన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల హెచ్ఎం మీనా కుమారి, ఉపాధ్యాయులు మనీ కుమార్, విశాల, బాల్ రెడ్డి, గంగా మోహన్ , యాదయ్య, విద్యార్థులు ఉన్నారు.



కంటి వెలుగు కార్యక్రమం అద్భుతం

నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఓ అద్భుతం అని ఖాసింపూర్ సర్పంచ్ మమత అన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ఈనెల 1 నుంచి 14వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీల ఫోరం ఉపాధ్యక్షులు రాములు మాట్లాడుతూ.. 14 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలందరూ పాల్గొని పరీక్షలు చేయించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సి వైద్యులు డాక్టర్ సీతారామరాజు, ఉపసర్పంచ్ విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి దినేష్, మాజీ ఎంపీటీసీ రాజు, వార్డ్ సభ్యులు, యువజన సభ్యులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,ఆరోగ్య శాఖ ఉద్యోగలు, డ్వాక్రా సంఘం ఉద్యోగులు పాల్గొన్నారు.

మెరుగైన వేతన ఒప్పందాలు సీఐటీయూతోనే సాధ్యం

- భారీ మెజార్టీతో సీఐటీయూ చుక్క గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపు



నవతెలంగాణ- గజ్వేల్

మెరుగైన వేతన ఒప్పందాలు కేవలం సీఐటీయూతోనే సాధ్యమని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు తెలిపారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమ కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికల సందర్భంగా బుధవారం కార్మికులు గేట్‌మీటింగ్‌ను ఏర్పాటు చేశారు.ఈ గేట్‌మీటింగ్‌కు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, రాణే బ్రేక్ లైనింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చుక్క రాములు హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. భారీ వేతన ఒప్పందాలు సీఐటీయూతో మాత్రమే సాధ్యమని, కార్మికులు చుక్క గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కరోనా అననుకూల సమయంలో మంచి వేతన ఒప్పందంతో పాటు, అనేకరకాల మెడిక్లెయిమ్ పాలసీలు, బీమా, పనిచేస్తున్న క్రమంలో ప్రమాదం జరిగినప్పుడు నష్టపరిహారం విషయంలో యజవాన్యాన్ని ఒప్పించడం జరిగిందన్నారు. దురదృ ష్టవశాత్తు కార్మికులు చనిపోయిన కుటుంబాలకు ఆదుకునే విధంగా గ్రూప్ ఇన్సూరెన్స్ పెట్టడం జరిగిందన్నారు. అనేక రకాల సంక్షేమ పథకాలు సీఐటీయూ ప్రణాళిక బద్ధంగా తయారు చేసి అమలు చేయడం జరిగిందన్నారు. మోసపూ రిత వాగ్దానాలు చేసే , కార్మిక ఐక్యతను విచ్ఛిన్నం చేసే, కార్మికులను వేధింపులకు పాల్పడే సంఘాలను ఓడించా లన్నారు. సీఐటీయూ దృష్టిలో కార్మికులందరు సమానమే నన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్మిక చట్టాలన్నింటిని రద్దు చేసి కోడ్‌లు రూపొందించడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అన్ని కార్మిక సంఘాలతో సమ్మెలు పోరాటం నిర్వహించిన బీఎంఎస్ నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, యూని యన్ అధ్యక్షులు జె మల్లికార్జున్ మాట్లాడుతూ అనేక పరిశ్రమలలో గుర్తింపు కార్మిక సంఘంగా ఉన్న బీఎమ్ఎస్ కార్మికులను మోసం చేసిందని, ఆ సంఘాలన్నీ ఇప్పుడు సీఐటీయూ దగ్గరకు చేరాయని, వాటిలో మంచి వేతన ఒప్పందాలు, పాలసీలు అమలు చేయడం జరిగిందన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్ వేణుగోపాల్ మాట్లా డుతూ వీఆంఎస్ పేరుతో కార్మికులను ఇంటికి పంపించిన ఘనత బీఎంఎస్‌దేనని, ఇటువంటి సంఘాలను ఓడిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య, ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి, టీఆర్ఎస్‌కెవి నాయకులు సాజిత్, యూనియన్ ఆఫీస్ బేరర్లు చంద్రశేఖర్ రెడ్డి, శివయ్య,వెంకట్రావు, రంగారెడ్డి, కుతుబుద్దిన్, కుమార్, మల్లయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-హత్నూర

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జనరల్ సెక్రెటరీ భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు జగదీశ్వరరావు, ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. హత్నూర మండలంలోని కాసాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జండాను ఎగురవేసి, గ్రామంలో ఇంటింటికీ తిరుగుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమంలను వివరించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ చేస్తున్న అరాచక పాలనకు చరమగీతం పడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆదానీ, అంబానీలకు గులాం గిరి చేస్తున్నదని విమర్శించారు. మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ. హకీమ్,నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కిష్టయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్ అలీ, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు కృష్ణ, సత్యం, హత్నూర మండలాధ్యక్షులు కిష్టయ్య ఎన్ఎస్ యుఐ నాయకులు మనిదీప్ యువజన కాంగ్రెస్ నాయకులు సందీప్, ప్రసాద్, మల్లేష్ ముదిరాజ్, కృష్ణ,రాము పాల్గొన్నారు.

ఎర్దనూర్‌లో మురికి కాలువలు నిర్మించాలి

నవతెలంగాణ-కంది

మండలంలోని ఎర్దనూర్ గ్రామంలో సరైన మురికి కాలువల నిర్మాణం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే మురికి కాలువల నిర్మాణాలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం ఎర్దనూర్ గ్రామంలో సీపీఐ(ఎం) బృందం పర్యటించి.. సమస్యల గురించి ఆరా తీసింది. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ.. గ్రామంలో మురికి కాలువల నిర్మాణాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తున్నట్టు గొప్పలు చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం శూన్యంగా కనిపిస్తున్నదన్నారు. మిషన్ భగీరథ పేరుతో కాంట్రాక్టులు డబ్బులు దండుకున్నారే తప్పా.. గ్రామంలో నీళ్లు రావడం లేదని ఆరోపించారు. సంబంధిత అధికారులు చొరవ చూపి ఇంటింటికి నీటిని సరఫరా చేయాలని అన్నారు. రోడ్లు, మురికి కాలువలు, మంచినీటి సమస్య పరిష్కరించకుంటే గ్రామస్తులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మండల కార్యదర్శి ఎస్.శ్రీనివాస్, శంకరయ్య, బి.శేఖర్, నరసింహులు, రమేష్, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



కార్మిక కర్షక హక్కుల రక్షణ కోసం..

ఏప్రిల్ 5న ఛలో పార్లమెంట్

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్
- గిట్టుబాటు ధరపై రైతాంగాన్ని నమ్మించి మోసం చేసిన మోడీ ప్రభుత్వం
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

పోరాడి సాధించుకున్న కార్మిక కర్షక హక్కుల రక్షణ కోసమే ఏప్రిల్ 5న ఛలో పార్లమెంట్ నిర్వహిస్తున్నామని, గిట్టుబాటు ధరల చట్టంపై భారత రైతాంగాన్ని నమ్మించి మోసం చేసిన మోడీ ప్రభుత్వం గద్దె దింపడానికి కార్మికులు కర్షకులు ఐక్యంగా ఢిల్లీ కదలి రావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిప్రసాద్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ నాయక్‌లు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు కళావతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్ మావో, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెల్లారపు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి రాజ్యాంగం కల్పించిన సంఘం పెట్టుకునే, సమ్మె చేసే హక్కు లేకుండా చేసిందన్నారు. కనీస వేతనాల జీవోలను సవరించకపోవడం వల్ల షెడ్యూల్ ప్రాంతాల్లో నాన్ షెడ్యూల్ ప్రాంతాల్లో చట్ట ప్రకారం వేతనాలు అమలు కావడం లేదన్నారు. అసంఘటిత కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులకు రోజు వేతనం రూ 600లకు పెంచాలని డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంత పేదలకు విస్తారంగా పని చూపుతున్న గ్రామీణ ఉపాధి పనికి 30 శాతం నిధులను కోత విధించడం వెనక భవిష్యత్తులో ఈ పనిని ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికే ఐదు కేజీల సబ్సిడీ బియ్యాన్ని ఎత్తివేసిందని, మరోవైపు నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరగడం వలన సామాన్యుని జీవితం దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు రైతాంగ రుణమాఫీని చేయడానికి సిద్ధపడని మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్లకు బడ్జెట్లో 25 కోట్ల రూపాయలను రాయితీలను ప్రకటించిందన్నారు. రైతు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50శాతం కలిపి పంటలకు గిట్టుబాటు ధరల నిర్ణయించే చట్టాన్ని తీసుకొస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని నమ్మించి మోసం చేసిందన్నారు. ప్రతి పేదవాని ఎకౌంట్లో 15 లక్షలు వేస్తాం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం పట్టణ పేదలకు రెండు కోట్ల ఇండ్ల నిర్మాణం చేసి అందజేస్తామని, విదేశాల నుంచి నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తామని చెప్పిన మోడీ మాటలు నీటి మూటలుగానే మిగిలాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ళబండి శశిధర్, సీఐటీయూ జిల్లా కోశాధికారి గోడ్డుబర్ల భాస్కర్, ప్రజాసంఘాల నాయకులు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సింగి రెడ్డి నవీన, ఎ.శారద, తాడూరి రవీందర్, బాల నరసయ్య, కనక చారి, అరుణ్ కుమార్ భాస్కర్ కనకయ్య శోభ చంద్ర రెడ్డి, రవీంద్ర చారి, శ్రీనివాస్, ఐలయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పాపను మరిచారు.. అంగన్వాడీకి తాళం వేశారు

- గంటల తరబడి రూంలోనే చిన్నారి



నవతెలంగాణ-జిన్నారం

అంగన్వాడీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి.. ఓ మూడేండ్ల చిన్నారిని రూంలోనే ఉంచి తాళం వేశారు. దీంతో గంటల తరబడి ఆ చిన్నారి ఒక్కతే గదిలో ఉండిపోయింది. ఈ ఘటన మండల పరిధిలోని ఖాజీపల్లిలో మంగళవారం జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు, స్థానికలు తెలిపిన వివరాల ప్రకారం..

కర్ణాటక రాష్ట్రానికి చెందిన మల్లప్ప, విజయలక్ష్మి దంపతులు బతుకుదెరువు కోసమని ఎనిమిదేండ్ల క్రితం ఖాజీపల్లి పారిశ్రామిక ప్రాంతానికి వచ్చారు. కూలీ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. వారి ఇద్దరు అమ్మాయిలు స్థానిక పాఠశాలలో చదువుతుండగా.. చిన్న కూతురు అవంతిక(మూడేండ్ల వయస్సు) స్థానిక అంగన్వాడీకి వెళ్తున్నది. అయితే రోజువారీ లాగానే మంగళవారం అవంతికను అంగన్వాడీకి పంపించి.. దంపతులిద్దరూ పనులకు వెళ్లారు. సాయంత్రం తిరిగి వచ్చే సరికి అవంతిక ఇంటికి రాలేదు. దీంతో చుట్టు పక్కల వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. అంగన్వాడీ కేంద్రానికి సమీపంలో గల ఓ ఇంట్లో సీసీ కెమెరా ఉండగా.. పరిశీలించారు. దీంతో పాప అంగన్వాడీ కేంద్రం నుంచి బయటికి వచ్చినట్టు కానరాలేదు. అనుమానం వచ్చి రాత్రి ఎనిమిది గంటల సమయంలో అంగన్వాడీ కేంద్రంలో పరిశీలించగా పాప కనిపించింది. దీంతో తాళాలు తీసి పాపను బయటికి తీసుకువచ్చారు. పాపకు ఎలాంటి ఇబ్బంది కలగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా పాపను రూంలోనే ఉంచి నిర్లక్ష్యంగా తాళం వేసిన అంగన్వాడీ సిబ్బందిపై అందరూ మండిపడ్డారు. కాగా విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ మీరాబాయి, సిడిపిఓ చంద్రకళలు బుధవారం పాప తల్లిదండ్రులను కలిసి వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అంగన్వాడి నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు అధికారులు తెలిపారు.





రేవంత్‌రెడ్డిపై దాడి అప్రజాస్వామికం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక భూపాలపల్లి కార్నర్ మీటింగ్‌లో.. అధికార పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలతో కోడిగుడ్లు టమాటాలు వేయించిన తీరు అప్రజాస్వా మికమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ లయన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇదొక మానని మచ్చగా నిలిచిపోతుందన్నారు. తమ పార్టీ నాయకు లపైన గానీ, కార్యకర్తలపైన గానీ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తాము తలుచుకుంటే రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు అసలు నామరూపాలు లేకుండా చేయగలమని మండిపడ్డారు. ఈ దాడికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేసి.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్వయం ఉపాధితో యువత ముందుకెళ్లడం అభినందనీయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

స్వశక్తిపై ఆధారపడి ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటూ యువత ముందుకు వెళ్లడం అభినందనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాల్టీ శివారులోని మల్లంపేట్ గ్రామంలో లక్ష్మీ గ్రానైట్స్ వ్యాపార సంస్థను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లా డుతూ.. యువత స్వశక్తిపై ఉపాధి అవకాశాలు సృష్టించుకోవడం అభినందనీయమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉపాధి అవకాశాలతో ఆదాయాన్ని సమకూర్చుకోవడం గొప్ప విషయమన్నారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు, కాంతారావు, యువత నాయకులు ప్రవీణ్ రెడ్డి, షాప్ నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు వీవీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని ఐడిఏ బస్తీకి చెందిన రమేష్ గౌడ్ (32) అనే యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. బుధవారం స్థానికుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మున్సిపల్ యువత నాయకులు వీ.ప్రవీణ్ రెడ్డి.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అనంతరం వీవీఆర్ ఫౌండేషన్ తరపున మృతుడి అంత్యక్రియల కోసం రూ.5వేలు అందజేశారు. స్థానికులు శారద, సుజాత, నవీన్‌రెడ్డి, విక్కీ, కృపాకర్, చాంద్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

19 వార్డులో నేడు కంటి వెలుగు



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణ పరిధిలోని 19వ వార్డులో నేడు (గురువారం) కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభి స్తున్నట్టు వార్డ్ కౌన్సిలర్ నాగరాజు గౌడ్ తెలిపారు. గొల్ల కేరి యాదవ సంఘం భవనంలో నేటినుంచి 10 తేదీ వరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవసరం ఉన్నవారికి కంటి అద్దాల కూడా అందజేస్తారన్నారు. 18ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మూడేండ్లలో గణనీయమైన అభివృద్ధి

నవతెలంగాణ-అమీన్‌పూర్



గత మూడేండ్ల కాలంలో అమీన్‌పూర్ మున్సిపాల్టీలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. బుధవారం పురపాలిక కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ చొరవతో మున్సిపాలిటీలు ఊహించని పురోగతిని సాధించాయన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న నాకు అన్ని విధాలుగా సహకరించిన కౌన్సిల్ సభ్యులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ పట్టణాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అంతకుముందు కమిషనర్ ఎ.సుజాత ఆధ్వర్యంలో 2023-24 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. పన్నురాబడి నుండి రూ.1800.69 లక్షలు, పన్నేతర రాబడి నుండి రూ.2649.00 లక్షలు, ప్రారంభ నిలువ.63.08 మొత్తం కలిపి 45 కోట్ల.07 లక్షల 78 వేలు కాగా, మిగులు రూ.112.54 లక్షలు అంచనాగా నిర్ణయించారు. సమావేశంలో కమిషనర్ సుజాత, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పటాన్‌చెరు డీఎస్పీ భీమ్ రెడ్డి, అమీన్‌పూర్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, వెంకటరమణ, వెంకటరామయ్య, మణికంఠ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంకేపల్లిలో కొనసాగుతున్న కంటి వెలుగు



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ఎంకేపల్లి గ్రామంలో సర్పంచ్ నాగరిగారి సునంద ఆధ్వర్యంలో వైద్యులు బుధవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులు మరియు కళ్ళజోళ్ళు అందజేశామన్నారు. మాజీ సర్పంచ్ రాములు, బీఆర్ఎస్ నాయకులు నాగరిగారి శేఖర్, షబ్బీర్, పెంటయ్య, ఫారుక్, అంజయ్య, నరసింహులు, వార్డు మెంబర్లు ప్రభు రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అవకతవకలుపై విచారణ జరిపించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మున్సిపాలిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అవకతవకలపై విచారణ జరిపించాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు రవిశంకర్ అన్నారు. ఈ మేరకు బుధవారం కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తే.. అందుబాటులో లేకపోవడంతో మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశామన్నారు. అనంతరం రవిశంకర్ మాట్లాడుతూ.. సంగారెడ్డి మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు నియామకాలు అవకతవకలు జరగాయని ఆరోపించారు. ప్రభుత్వం విచారణ జరిపించి నిజానిజాలు బట్టబయలు చేయాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ కింద 300 పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారని కానీ వారు ఎక్కడ కనిపిస్త లేరన్నారు. కేవలం 150 వరకే ఉద్యోగులు ఉన్నారని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు ఎంతమంది పనిచేస్తున్నారో వారి వివరాలను ప్రజలకు తెలియ జేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కౌన్సిలర్‌లు నాయికోటి రమేష్, మందుల నాగరాజ్, బీజేపీ జిల్లా కార్యదర్శి మురళీధర్ రెడ్డి,పట్టణ కార్యదర్శి, పోలీస్ శేకర్, కసిని వాసు తదితరులు ఉన్నారు

ఘనంగా ముగిసిన పెద్దమ్మ గూడెం జాతర



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మగూడలో గడిచిన మూడ్రోజులుగా కొనసాగిన మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా వైభవోపేతంగా ముగిసాయి. జాతరలో అంగరంగ వైభవంగా బోనాలు సమర్పన, ముడుపులు, మొక్కుల కార్యక్రమాలు పలువురిని విశేషంగా అలరించాయి. జాతర ఉత్సవాల్లో పిల్లల పెద్దల కొలహాల మధ్య విద్యుత్ దీపాల అలంకరణతో దేవాలయ ప్రాంగణాలు భక్తులను స్థానికులను విశేషంగా ఆకట్టుకోవడంతో జాతర ఉత్సవాల్లో భక్తుల హాజరు అధికంగా కని పించింది. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ స్థానికులు, ఉత్సవ నిర్వాహకులు ప్రజా ప్రతినిధులు నాయకులుఅమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. జాతర ఉత్సవాల నిర్వహణలో ఏర్పాట్లను ఘనంగా చేశారంటూ ఉత్స వాలకు హాజరైన పలువురు స్థానిక యువతను నిర్వాహక కమిటీ ప్రతిని ధులను ప్రశంసించడం కనిపించింది. సమిష్టి నిర్వహణ బాధ్యతతో జాతర ఉత్సవాలు ఘనంగా ముగియడంతో పెద్దమ్మ గూడెం వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

బైరి నరేష్ పై దాడిని ఖండించిన అంబేద్కర్ సంఘాల నాయకులు



నవతెలంగాణ-వట్‌పల్లి

నాస్తిక వాది బైరి నరేష్ పై ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహింద పరిషత్, బీజేపీ ముసుగులో కొనసాగుతున్న దాడులు ఆపకపోతే అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ప్రతిదాడులు చేయాల్సి వస్తుందని అంబేద్కర్ సంఘాల నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజ్ మండల ప్రధాన కార్యదర్శి దాసయ్యలు హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మతం పేరుతో ఆ దాడులను చేస్తున్నారు తప్ప నిబద్ధతతో కాదన్నారు. ఈ దాడి కేవలము బైరి నరేష్ మీద అనుకుంటే పొరపాటేనని యావత్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుల మీద, మానవుల స్వేచ్ఛ మీద జరుగుతున్న దాడి గా అభివర్ణించారు. బైరి నరేష్ మాట్లాడుతున్న సబ్జెక్టులో నూటికి నూరు శాతం వాస్తవమే ఉన్నదన్నారు. బైరి నరేష్ మాట్లాడుతున్న వాస్తవాన్ని జీర్ణించుకోలేకనే దాడులకు దిగుతున్నారని దాడులను నిలుపుదల చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నిరసనలు

నవతెలంగాణ-జోగిపేట

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి, కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. రాజయ్య అన్నారు. రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం జోగిపేట ఐసిడిఎస్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన పట్టించుకోవడం లేదన్నారు. నేటి నుంచి మూడు రోజుల పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మెలు కొనసాగుతాయని తక్షణమే ప్రభుత్వం స్పందించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్ సమస్యలు సమస్యలపై సమ్మె చేస్తున్న ప్రభుత్వ నోరు మెదపడం లేదని, 50 ఏండ్లుగా సేవ చేసి రిటైర్మెంట్ దగ్గరకు వస్తున్న గ్రా డ్యూటీ సౌకర్యం కల్పించడంలో విఫలమైందన్నారు. మూడేండ్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, ఏప్రిల్ మాసంలో వేసవి సెలవులు అంగన్వాడి సెంటర్లకు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆన్లైన్ విధానం ఎస్‌హెచ్‌టిఎస్ యాప్ రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని అన్నారు. సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు మంగమ్మా, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఇందిర, అరుణ, శేకమ్మా, భూమమ్మ జయమ్మ బాలమణి స్వరూప యాదమ్మ శోభ లలిత పార్వతి సిద్దేశ్వరి వందన ,ఆయాలు స్వప్న లక్ష్మి అనిత మానెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : ఐసీడీఎస్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు, కోశాధికారి నర్సింహారెడ్డిలు ఆరోపించారు. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా పటాన్‌చెరులోని శ్రామిక భవన్ నుండి జాతీయ రహదారి మీదుగా సీడీపీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ రంగానికి బడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేయకుండా పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. అంగ న్వాడీ టీచర్స్, హెల్పర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాల న్నారు. సంవత్సరాల తరబడి చేస్తున్న వారికి ఎలాంటి సహాయం అందడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌హెచ్ టీఎస్ యాప్ వలన తీవ్ర పని భారం పడుతుందని, యాప్‌ను రద్దు చేయాలన్నారు. గత 5 ఏండ్ల నుంచి ప్రాజెక్ట్ పరిధిలో టిఏడిఏలు చెల్లించడం లేదని, 2 కోట్ల రూపాయల బకాయిలు వున్నాయన్నారు. 2021లో 3నెలల జీతాలు ఏరియల్సు చెల్లించాలన్నారు. 2018లో కేంద్రం పెంచిన జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీచర్లు, హెల్పార్స్ చనిపోతే ఎలాంటి సహాయం అందడం లేదని వాపోయారు. మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పిఎఫ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం 2,3 తేదీలలో జరిగే కలెక్టర్ కార్యాలయం వద్ద వంటావార్పు, ముట్టడి కార్యక్రమం ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అంగన్వాడి టీచర్లు రూప, కల్పన, రాధిక, శమదేవి, సరళ, ఇందిరా, నాగలక్ష్మి, బలమని, అనిత, రాణి, ప్రమీల టీచర్లు,హెల్పెర్లు పాల్గొన్నారు.

సదాశివపేట : అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్‌ల సమస్యలు పరిష్కారం చేయాలంటూ సదాశివపేట పట్టణంలోని రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా సీడీపీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 1,2,3, తేదీల్లో మూడ్రోజుల పాటు అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల కోసం సమ్మె చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో 40 ఏండ్లుగా 30,000 మంది అంగన్వాడీ ఉద్యోగులు పని చేస్తు ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. అయినప్పటికీ వారికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్ట సౌకర్యాలు ప్రభుత్వం కల్పించలేదని వారు ప్రభుత్వంపై మండిపడ్డారు, అంగన్వాడి ఉద్యోగులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదానీ వారు విమర్శించారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరం చేయకపోతే ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా నాయకులు బాబురావు, శశికళ, సంగీత, లక్ష్మి, భ్రమరాంబ, ఏసుమని,నాగమణి, అంగన్వాడి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.









సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు మేలు

నవతెలంగాణ-పుల్కల్

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడ తుందని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. పుల్కల్ మండల పరిధిలోని గొంగులూరు గిరిజన తాండాకు చెందిన సంతోష్ నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. అయితే ఆర్థికంగా ఆయన ఇబ్బంది పడుతుండడం తెలుసుకున్న ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.. మెరుగైన వైద్యం కోసం రూ.లక్షా 50వేల ఎల్‌ఓసి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలు.. ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకురావాలన్నారు.



పుస్తెమెట్టెలు అందజేత

నవతెలంగాణ-కొండాపూర్

పేదింటి ఆడపడుచులకు ఓ అన్నగా సతీష్ అండగా ఉంటున్నారు. స్వచ్ఛందంగా సేవ చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. అందులో భాగంగా గంగారానికి చెందిన ఆనందం కూతురు వివాహనికి బుధవారం పుస్తెమెట్టెలు అందజేశారు. సతీష్‌తోపాటు ఆయన అభిమానులు పాల్గొన్నారు.



చైతన్య నారాయణ కళాశాలలను సీజ్ చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థులను వేధిస్తున్న చైతన్య, నారాయణ కళాశాలలను తక్షణమే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ నార్సింగ్‌లో గల చైతన్య కళాశాలలో యజమాన్యం ఒత్తిడి వల్ల చనిపోయిన సాత్విక్ కుటుంబాన్ని ఆదుకోవాలని.. జహీరాబాద్‌లో విద్యాసంస్థల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ఇటీవలే జరిగిన రెండు ఘటనలు మరువకముందే.. చైతన్య జూనియర్ కళాశాలలో చదవడం లేదని, ర్యాంకుల కోసం విద్యార్థులను వేధింపులకు గురి చేయడంతో మొదటి సంవత్సరం చదువుతున్న సాత్విక్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడన్నారు. అంతే కాదు ఈ విషయం బయట చెప్తే బాగోదని.. తోటి విద్యార్థులను బెదిరింపులకు గురి చేయడం, విద్యార్థులను ఇంటికి వెళ్ళమని పంపించడం కూడా చేశారన్నారు. విద్యార్థులను వేధిస్తున్న చైతన్య, నారాయణ కళాశాలలను రాష్ట్రవ్యాప్తంగా సీజ్ చేయాలన్నారు. ఆత్మహత్యకు పాల్పడ్డ సాత్విక్ కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డివిజన్ కార్యదర్శి రాజేష్, మల్లేష్, హరీష్, చంద్రవర్ధన్, అతిక్ తదితరులు ఉన్నారు.


మరోసారి సామాన్యుల నడ్డి విరిచిన కేంద్రం



నవతెలంగాణ-జహీరాబాద్, జోగిపేట

స్వదేశీ నినాదంతో అధికార పీఠాన్ని కైవసం చేసుకున్న బీజేపీ ప్రభుత్వం.. ఎన్నికలు ముగిసిన అనంతరం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం ఆనవాయితీగా మార్చుకున్నదని పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు ఆరోపిస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు రోజువారీగా పెంచే ఆనవాయితీని తీసుకువచ్చిందని.. రోజు పది, 20 పైసలు పెంచుతూ చావు దెబ్బ కొడుతున్నదన్నారు. అదే మాదిరిగా దేశంలోని ఏ మూలలోనైనా ఎన్నికలు ఉంటే తక్షణమే రూ.50 నుండి 20 వరకు గ్యాస్ ధరను తగ్గించడం.. ఆ ఎన్నికలు ముగిసిన వెంటనే గ్యాస్ ధరలు పెంచడం కూడా ఆనవాయితీగా మార్చుకున్నదన్నారు.

సామాన్యులపై మరింత భారం..



వంట గ్యాస్ పై రూ.50 పెంచడాన్ని తీవ్రంగా అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఖండించారు. ఒకవైపు చాలీచా లని జీతాలతో కుటుంబాన్ని నెట్టుకు వస్తుంటే, ఇటు వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు మరింత భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న అన్ని కట్టెల పొయ్యిల స్థానంలో గ్యాస్ సిలిండర్‌లు ఇస్తాం అని చెప్పిన మోడీ అందరికీ ఇచ్చినట్టే ఇచ్చి దాని ధరలను మూడు ఇంతలుగా పెంచి మహిళల కళ్ళలో కారం కొట్టి కన్నీళ్లు తెప్పిస్తున్నారని ధ్వజమెత్తారు. గడియకోసారి పెరుగు తున్న గ్యాస్ ధరతో దేశప్రజలకు గుండె దడ వస్తోందని, ప్రధానమంత్రి మోడీ అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో వంట గదుల్లో మంట పుట్టిందని, ఇవాళ ప్రపంచంలోనే అత్యధిక రేటుకు వంట గ్యాస్ అమ్ముతున్న ప్రభుత్వంగా ప్రపంచ రికార్డ్ సృష్టించిందని విమర్శించారు.

-ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

బీజేపీ ప్రభుత్వ అసమర్థ పాలనను తరిమికొట్టాలి..



కేంద్రంలో ఇష్టానుసారంగా అసమర్థంగా పాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో తరిమికొట్టాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కె మాణిక్‌రావు అన్నారు. ఎన్నికల ముందు కొంతమేర ధరలు తగ్గించి.. ఎన్నికలు అయిపోగానే ధరలను పెంచడం ఆనవాయితీగా పెట్టుకు న్నదన్నారు. తాజాగా మరోసారి భారీగా గ్యాస్ ధరలను పెంచడం పట్ల మండిపడ్డారు. రాబోయే మహిళా దినోత్సవం సందర్భంగా దేశ మహిళలకు ప్రధానమంత్రి మోడీ గ్యాస్ ధరల పెంచి బహుమతిగా అందించాడని ఎద్దేవా చేశారు. మోడీ ప్రభుత్వం రాకముందు రూ.400 ఉన్న సిలిండర్ ధర ప్రస్తుతం రూ.1160ని దాటి రూ.1200లకు చేరిందన్నారు. ఉజ్వల పథకం ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా లబ్ది పొందిన మొదటి మహిళా సైతం ఈరోజు సిలిండర్‌ను కొనలేక కట్టెల పొయ్యిపై వంట చేస్తున్నదన్నారు.

- ఎమ్మెల్యే మాణిక్‌రావు

సామాన్యుడిపై మోయలేని భారం..



స్వదేశీ నినాదంతో పాలనలోకి వచ్చిన బీజేపీ పూర్తిస్థాయిలో భారత దేశాన్ని విదేశాలకు తాకట్టు పెడుతున్నదని ఆరోపించారు. గ్యాస్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. మరో మారు మునిగే నక్కపై తాటికాయ పడ్డ చందగా గ్యాస్ ధరలు పెంచారన్నారు.

-వై.నరోతం, టీపీసీసీ నాయకులు

ధరలు పెంచడమే కర్తవ్యంగా మారింది



. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఏ రోజు.. ఏ వస్తువుల ధరలు పెరుగుతాయో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. బీజేపీకి పెట్రోల్, డీజిల్‌తో పాటు గ్యాస్ ధరలు పెంచడం ఆనవాయితీగా మారిందన్నారు. గతంలో రూ.400 ఉన్న సిలిండర్ ధర ఈరోజు మూడు రేట్లు పెంచి రూ.1200 చేరిందంటే నిరుపేదలపై ఈ ప్రభుత్వం ఎంత భారం మోపుతుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.

-సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి బి.రామచందర్

దళితుల ఆర్థిక అభ్యున్నతికే దళితబంధు



నవతెలంగాణ-గుమ్మడిదల

దేశంలోనే మొట్టమొదటిసారిగా దళితుల ఆర్థిక అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం అనంతారం గ్రామ పరిధిలోని రామగుల్ల పుష్పమ్మకు దళితబంధు ద్వారా మంజూరైన ఆటోను బుధవారం ఉదయం పటాన్చెరువు క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరువు నియోజకవర్గంలో బచ్చుగూడెం, కొడకంచి, అనంతారం, గ్రామాలను ఎంపిక చేసి 100 మంది లబ్ధిదారులకు వివిధ యూనిట్లను అందించామన్నారు. లబ్దిదారులందరూ అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నారని తెలిపారు. త్వరలో 1500 మంది లబ్దిదారులకు యూనిట్లు పంపిణీ చేస్తామన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్, జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఎంపిటిసి కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మొహమ్మద్ హుస్సేన్, నాయకులు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజం నుంచి జవాబు ఆశించిందే దళిత రచన



నవతెలంగాణ-పటాన్‌చెరు

దళితుల రచనలు సమాజం, సంస్కృతి నుంచి సమాధానాన్ని ఆశిస్తాయని కొట్టాయంలోని సీఎంఎస్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ టి.ఎం. యేసుదాసన్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్ఎస్) ఆధ్వర్యంలో 'వ్యవహారిక పత్రికలు, దళిత రచనలు, వెలువరించడంలోని సాధక బాధకాలు' అనే అంశంపై బుధవారం నిర్వహిం చిన జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని కీలకోపన్యాసం చేశారు. కులం పరివర్తన చెంది, కుల సంఘాలుగా కొత్త రూపం దాల్చిందని, ప్రతి కులం పేరుతో సంఘాలు ఉన్నాయని ఆయన చెప్పారు. దళిత పత్రికలు అరుదుగా వెలువడ్డా, తదనంతర కాలంలో కనుమరుగయ్యాయని అన్నారు. రాయడం, రాయకపోవడం, చదవడం, చదవకపోవడం, గొంతులేనితనంతో పాటు సామాజిక సంబంధాలు, మలయాళ దళిత పత్రికల చరిత్ర, కుల సంఘాల పాత్ర, పత్రికల పాత్ర, వాటి సహకారం మొదలైన అంశాలను ప్రొఫెసర్ యేసుదాసన్ వివరించారు.హెచ్ఎస్ ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డీఆర్పీ చంద్రశేఖర్ ఈ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించగా, నిర్వాహకుడు డాక్టర్ సయంతన్ మోండల్ స్వాగతోపన్యాసం చేశారు. మరో కన్వీనర్ డాక్టర్ జోంధాలే. రాహుల్ హిరామన్ వందన సమర్పణతో ఈ ప్రారంభోత్సవం ముగిసింది. జేవీ పవార్, కళ్యాణి ఠాకూర్ చరల్, నకుల్ మాలిక్, ప్రొఫెసర్ రేఖా మెశ్రమ్, ప్రొఫెసర్ జె.బాల సుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ రాజ్ కుమార్ హన్స్, హరీష్ మంగళం, ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ, ప్రొఫెసర్ పి.తిరు మల్, ప్రొఫెసర్ సౌమ్య దేచమ్మ వంటి ప్రముఖ వక్తలు సదస్సులో పాల్గొని, తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

విద్యుత్ వైర్లకు పత్తిలోడ్ లారీ తగిలి..

ఇండ్లపై, రోడ్డుపై పడిన స్తంభాలు

- కంగ్టి మండల కేంద్రంలో ఘటన
- మరమ్మతుల కోసం వచ్చిన అధికారులను అడ్డుకున్న గ్రామస్తులు
- ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరేచోటుకు మార్చాలని డిమాండ్



నవతెలంగాణ-కంగ్టి

పత్తిలోడ్‌తో వెళ్తున్న ఓ లారీ విద్యుత్ వైర్లను తగలడంతో ట్రాన్స్‌ఫార్మర్‌తోపాటు రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్తంభాలు విరిగి ఇండ్లపై, రోడ్డుపై పడి మంటలు చెలరేగాయి. ఈ ఘటన మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ రోడ్డు గుండా మంగళవారం రాత్రి పత్తి లోడ్‌తో వెళ్తున్న ఓ లారీ విద్యుత్ వైర్లను తగిలింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ స్తంభాలు విరిగిపోయి రోడ్డుపై, ఇండ్ల మీద పడ్డాయి. అంతేకాకుండా ఒక్కసారిగా మంటలు చెలరేగా యి. ఉలిక్కిపడిన ప్రజలు అప్రమత్తం కావడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోర్గి భీమన్న మాట్లాడుతూ.. ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని కాలనీ వాసులతో కలిసి గతంలోనే అధికారులకు ఫిర్యాదు చేశామని.. అయినప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. కాగా మరమ్మతుల కోసం బుధవారం విద్యుత్ అధికారులు రాగా.. కాలనీ వాసులు ఏకమై వారిని అడ్డుకు న్నారు. జనావాసాల మధ్య నుంచి ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చి వేరే ప్రదేశంలో వేయాలని డిమాండ్ చేశారు. దీంతో స్థానిక ఎస్సై సత్యనారాయణ జోక్యం చేసుకుని.. జిల్లా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూడాలని స్థానిక అధికారులకు సూచించి.. కాలనీ వాసులకు నచ్చజెప్పారు. అయితే రెండ్రోజుల్లో సమస్యను పరిష్కరించకపోతే బీఎస్పీ, వివిధ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని భీమన్న హెచ్చరించారు.

రెండో రోజుకు సంగ్రామ యాత్ర



నవతెలంగాణ-జహీరాబాద్

ఎంఎస్‌పి జిల్లా నాయకులు అబ్రహాం మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్ర బుధవారానికి రెండో రోజుకు చేరింది. చింతల్‌ఘట్టులోని బాబు జగ్జీవన్ రాం విగ్రహం దగ్గర ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాదిగ అమరవీరుల దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసి నివాళ్లు అర్పించిన హైకోర్టు ప్రముఖ న్యాయవాది అలిగి సందీప్‌కుమార్ మాదిగల సంగ్రామ యాత్రకు సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం ఎంఎస్ఎఫ్ స్టేట్ సెక్రటరీ భైరపోగు శివకుమార్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులను స్మరిస్తూ వారికి ఘన నివాళులను అర్పించడం జరిగిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ కోసం గత 28 ఏండ్ల నుంచి మాదిగలు అనేక పోరాటాలు చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టో పెట్టుకున్న బీజేపీ.. 9 ఏండ్లు గడుస్తున్నా ఇంకా వర్గీకరణ మీద ఎలాంటి ప్రకటన చేయకపోవడం చూస్తుంటే.. మాదిగలంటే వారికి ఎంత చిన్నచూపు ఉన్నదో అర్థమవుతున్నదన్నారు. కేంద్రం తీరుకు నిరసనగా ఈ మాదిగల సంగ్రామ యాత్ర కొనసాగుతుందన్నారు. జాతి భవిష్యత్ కోసం జరిగే ఈ సంగ్రామ యాత్రలో అందరు పాల్గొని.. మార్చి15న జరగబోయే హైదరాబాద్ - ముంబై జాతీయ రహదారి దిగ్బంధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఎమ్మార్పియస్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ మైసగళ్ల బుచ్చెంద్ర మాదిగ, కో-కన్వీనర్ చిరంజీవి మాదిగ, ఎంఎస్పి జిల్లా కన్వీనర్ పోట్టోళ్ల వెంకటేశ్, ఎంఎస్పి జహీరాబాద్ నియోజకవర్గ నాయకులు జైరాజ్, ఎమ్మార్పియస్ ఆందోల్ నాయకులు అలిగె రాజు, సంగేరి మురళి తదితరులు పాల్గొన్నారు.

చీడపీడల నివారణకు సరైన మందులు వాడాలి

నార్సింగ్ వ్యవసాయ అధికారి యాదగిరి



నవతెలంగాణ-రామాయంపేట

పంట పొలాలకు చీడపీడల నివారణ కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించి సరైన మందులు వాడాలని నార్సింగి వ్యవసాయ అధికారి యాదగిరి సూచించారు. బుధవారం మండల పరిధిలోని జప్తి శివనూర్ గ్రామంలో రైతుల పంట పొలాలను పరిశీలించారు. సీజనల్‌గా వరి పొలాలలో అక్కడక్కడ ఆకులు రంగు పాలిపోవడం, అగ్గి తెగులును ఉన్నట్లు గమనించామని తెలిపారు. ఆకుల రంగు ఆకుపచ్చ నుంచి లేత వర్ణంకు మారితే పోషక లోపాలుగా గుర్తించి, ఫార్ములా 4, లేదా ఫార్ములా6, లేదా ఫార్ములా7మందును పైరుపై పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారిని దివ్య రైతు లు కాబోజి రాందాస్, దొబ్బల స్వామి, మైలారం విజయ్, కాబోజి సిద్ధిరాములు, తదితరులు ఉన్నారు.

సమీకృత భవన్‌లో బాలిక చేతికి తీవ్రగాయాలు

పట్టించుకోని వార్డన్



నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి సమీకృత భవన్‌లో బాలిక చెయ్యి విరిగినా పట్టించుకునే వారు కరువయ్యారు. బుధవారం మండల కేంద్రంలోని సమీకృత భవన్లో భోజనం అనంతరం విద్యార్థినీలు ఆటలాడుకునే సమయంలో ఏడవ తరగతి విద్యార్థిని నందిని కిందపడి చేతికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో బాలికను పక్కనే ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ చికిత్స అనంతరం తల్లిదండ్రుల సహాయంతో మెదక్ ఆసుపత్రికి తరలించారు. వార్డెన్ లేకపోవడంతో గతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులను పట్టించుకోని వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు. బాలికల వసతి గృహంలో 120 మందికిపైగా బాలికలు ఉండగా ఎవరు పట్టించుకోరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

చికెన్ ముక్క గొంతులో ఇరికి ఊపిరాడక మహిళ మృతి



నవతెలంగాణ-వెల్దుర్తి

చికెన్ ముక్క గొంతులో ఇరికి ఊపిరాడక మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలో కొప్పుల పల్లి గ్రామ శివారులో ఇటుక బట్టీల వద్ద బుధవారం చోటు చేసుకుంది. వెల్దుర్తి ఎస్ఐ మధుసూదన్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొప్పులపల్లి గ్రామ శివారులో గల నరసింహారెడ్డి ఇటుక బట్టిలో పనిచేస్తున్న సంతోషి (24) ఒరిస్సా రాష్ట్రం చిట్టాపూర్ ప్రాంతానికి చెందిన మహిళగా గుర్తించారు. మంగళవారం తూప్రాన్ అంగడికి చేసుకొని వస్తానని వెళ్లి చికెన్ తీసుకొని వచ్చి సాయంత్రం వండి తిన్న తర్వాత ఆయాసమవుతుందని నీళ్లు తాగి పడుకున్నారు. అంతలో ఊపిరాడక గొంతు చాతిలో విపరీతంగా నొప్పి రావడంతో వెంటనే తూప్రాన్ ఆసుపత్రికి కుటుంబీకులు తరలించారు. చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి చెల్లెలు అంగూరి మాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవ పరీక్ష నిర్వహించగా మృతురాలి గొంతులో చికెన్ ముక్క ఇరుక్కొని ఊపిరాడక మృతి చెందినట్లు ప్రాథమికంగా తెలియజేశారన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే గ్రామాలు గ్రామీణ ప్రాతాలు పూర్తి అభివృద్ధి చెందాయని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో 20 ఎన్ఆర్ఈజీఎస్ ద్వార మంజూరైన సీసీ రోడ్డు పనులను బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాలలో అనేక నిధులను మంజూరు చేయడంతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలతోపాటు అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్, నాయకులు చింతల ఆనంద్, కార్యదర్శి నందిని, వార్డు సభ్యులు భవాని, పెంటమ్మ, శ్రీనివాస్, పద్మ, అంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, సత్యనారాయణ, కృష్ణ, నరెందర్ పాల్గొన్నారు.

చర్చావేదిక ఓ అధికారి పుట్టినరోజు వేదికైంది

నవతెలంగాణ-టేక్మాల్



ప్రతి బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పనులపై క్షేత్ర సహాయకులచే, పనులపై సమీక్షించాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించే, వేదికను మండల అభివృద్ధి అధికారి భారతి తన పుట్టినరోజు వేడుకలకు వేదికగా మార్చుకుంది. గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో ఉండాలని ఒక రోజు ముందుగానే బుధవారంకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు, హుకుం జారీ చేశారు. ఉపాధి హామీ నిర్వహించాల్సిన క్షేత్రస్థాయి సిబ్బందిని సైతం, కార్యాలయానికి పిలిపించుకొని మరి తన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనాల్సిందిగా చెప్పడంతో అందరూ హుటాహుటిన కార్యాలయానికి వచ్చారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకలకు రాని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


ఉపకార వేతనం రిజిస్ట్రేషన్ వేగం పెంచాలి

కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ-మెదక్ రూరల్ : ప్రస్తుత విద్యా సంవత్సరంలో షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతానాలకై పెండింగులో ఉన్న రెన్యువల్, నూతన రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయవలసినదిగా విద్యార్థులకు కొండంత అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా కళాశాలల ప్రధానాచార్యులు, సంక్షేమ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో హాస్టల్ సంక్షేమ అధికారులు, కళాశాలల ప్రధానాచార్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చదువుకునే పేద పిల్లలకు ప్రభుత్వం అందించే ఉపకారవేతనాలు కొండంత అండగా ఉంటుందని, డబ్బు సమస్య లేకుంటే విద్యార్థి చదువుపై ద్యాస ఉంటుందని, చదువులో చక్కగా రానిస్తారన్నారు. కాబట్టి అర్హులైన ఏ విద్యార్థి నష్టపోకుండా ఉపకార వేతనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థుల స్థాయిలో పెండింగులో ఉన్న బయో మెట్రిక్‌ను పూర్తి చేసి ఈ నెల 15 లోగా హార్డ్ కాపీలను సంబంధిత కార్యాలయాలలో అందజేయవలసినదిగా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రధానాచార్యులు, ప్రతినిధులకు సూచించారు. విద్యార్థులకు కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో సత్వర చర్యలు తీసుకోవలసిందిగా తహాశీల్దార్ లకు సూచించామని, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉన్న కళాశాలలో బయో మెట్రిక్ పెట్టి పూర్తి చేయాలని, ఈ-పాస్ లాగిన్ లో విద్యార్థుల బ్యాంకు వివరాలు తప్పుగా నమోదైతే సరిచేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఎస్సి అభివృధి అధికారి విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్, వివిధ కళాశాలల ప్రధానాచార్యులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.


శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి విరాళం



నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

హవేలీ ఘనపూర్ మండలం రాయిన్ చెరువు గ్రామంలో నిర్వహిస్తున్న ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించి సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి రూ.20 వేల విరాళం బుధవారం అందించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన విరాళం రూ.20 వేల మొత్తాన్ని ఎమ్మెల్సీ తరపున హవేలీ ఘనపూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు శేరి నారాయణరెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కసిరెడ్డి మాణిక్య రెడ్డిలు ఆలయ కమిటీ ప్రముఖులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యామి రెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద రెడ్డి, పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీతో ఉపాధి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : గ్రామాలలో ఉపాధి కోసం వలసలను నివారించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందని గ్రామాలలో ప్రజలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రంగాయిపల్లిలో బుదవారం ఉపాధి హామీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోనే ఉపాధి హామీ పనులను ప్రజలు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఎం ఆదినారాయణ, సర్పంచ్ నాగభూషణం, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగుల భారీ ర్యాలీ, రాస్తారోకో, నిరసన

- అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
- ఐసీడీఎస్‌కు సరిపడా బడ్జెట్ కేటాయించాలి
- భారీ ర్యాలీ, మానవహారం, రాస్తారోకో
- నాయకుల అరెస్ట్ విడుదల



నవతెలంగాణ-మెదక్ టౌన్

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం నుంచి రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ మాట్లాడుతూ ఐసీడీఎస్‌కు సరిపడా బడ్జెట్‌తో పాటు అరోగ్యలక్ష్మి బిల్లులు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించి అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఐసీడీఎస్ ఏర్పడి 47 సంవత్సరాలు పూర్తి అయినా కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్‌ను రెగ్యులర్ శాఖగా గుర్తించడం లేదన్నారు. ఐసీడీఎస్ అనేది గ్రామంలో ఉన్న పేద తల్లులు, 6 సంవత్సరాల పిల్లలకు పోషకాహారంతో పాటు 6 రకాల సేవలు, 5 లక్ష్యాల కోసం పని చేస్తున్నారన్నారు. కార్మికులకు నష్టం చేసే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4





లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2015 సంవత్సరంలో కేంద్రం పెంచిన వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో అనంతరం నాయకులను పోలీసులు అరెస్టు చేసి విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్ : ఐసీడీఎస్‌లో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్స్, ఆయాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 రోజులు సమ్మె నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం నర్సాపూర్‌లో చిల్డ్రన్స్ పార్క్ నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. అనంతరం ఐసీడీస్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐసీడీఎస్‌ను పూర్తిగా నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని మండిపడ్డారు . కేంద్రంతో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రూపాలలో తమని వాడుకొని పనులు తీసుకుంటున్నా సమస్యలు పరిష్కరించాలని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పెంచిన వేతనాలను టీచర్ 1500 , మినీ టీచర్ కు 1250 , ఆయాలకు 750 లు పెంచితే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా వాడుకోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో మాతశిశు మరణాలు తగడంలో అంగన్వాడీల కృషి లేదా అని ప్రశ్నించారు. 26 రకాల పనులు ఆన్లైన్‌లో చేయాలంటే పెద్ద తలనొప్పిగా మారిందన్నారు. వెంటనే ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు చేయాలని ప్రభుత్వ టీచర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని కోరారు. అప్పటి వరకు కనిసవేతనాలు రూ.26 వేలు ఇవ్వాలన్నారు. పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే అందించాలని కోరారు . సమస్యలు పరిష్కరించని యెడల పెద్ద ఎత్తున్న ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష , కార్యదర్శిలు విజయ , వరలక్ష్మి , ఉపాధ్యక్షులు ధనలక్ష్మి , సువర్ణ , నాయకులు జనబాయి , సునీత , సరితా , వీణ , రాజియా , దుర్గమ్మ , కమల , లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు .

నవతెలంగాణ-రామాయంపేట : కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన అంగన్వాడీల పొట్టగొట్టే జీవోలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి ఉద్యోగులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేసే జీవో నెంబర్ 14, 19, 8 లను వెంటనే సవరించాలని ఆమె డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులకు ఆసరా, కల్యాణ లక్ష్మి వంటి తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని, వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలన్నారు. ఎన్‌హెచ్‌టీఎస్ యాప్ ను పూర్తిగా రద్దు చేయాలని, కేవలం పోషణ్ ట్రాక్టర్ మాత్రమే కొనసాగించాలన్నారు. ఆన్‌లైన్‌లో పనిచేయడానికి వీలుగా అంగన్వాడీలకు ఐ ప్యాడ్‌లు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమానికి అంగన్వాడి ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. అనంతరం సీడీపీఓ స్వరూప రాథోడ్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు సీతారామలక్ష్మి, పద్మ, శోభ, జమున, శారద, యశోధతో పాటు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్ : తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలో సిద్దిపేట సీడీపీవో కార్యాలయం వద్ద బుధవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కామిని గోపాల స్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు దాసరి కళావతిలు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.10లక్షలు, అంగన్వాడీ టీచర్స్ మినీ టీచర్స్ హెల్పర్స్ అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. ఐదు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న టీఏడీలను వెంటనే విడుదల చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఐసీడీఎస్ బలోపేతానికి బడ్జెట్ పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు..





ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్





నవతెలంగాణ దుబ్బాక రూరల్

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం మోడల్ టెస్టులు ఎంతో ఉపయోగపడుతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాధిక్, జిల్లా నాయకులు ప్రశాంత్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని స్థానిక ఎస్‌వివి డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్టులను నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాధిక్ మాట్లాడుతూ మోడల్ టెస్టుల ఆధారంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభతో పాటు ఫైనల్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడానికి ఈ టెస్టులు దోహదపడుతాయన్నారు. ఈ మోడల్ టెస్ట్ ప్రశ్నాపత్రాన్ని వివిధ పాఠశాల్లో ఉపాధ్యాయులచే విడుదల చేశామని తెలిపారు. ఈ మోడల్ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల సమస్యలు పరిష్కరించడమే కాకుండా విద్యార్థుల దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహిస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాదిక్ జిల్లా నాయకులు ప్రశాంత్, స్వామి, దినేష్, ట్రస్మా మండల అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యాయులు సురేష్, బాబా తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ నిర్వహించారు. మోడల్ టెస్ట్ ప్రశ్న పత్రాన్ని గజ్వేల్ సిఐ వీర ప్రసాద్, యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లియోద్దీన్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ ఆవిష్కరించారు. అనంతరం గజ్వేల్ సిఐ వీర ప్రసాద్, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అనే విద్యార్థి సంఘం పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభను వెలికి తీయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. నిరంతరం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేస్తూ, విద్యార్థుల సృజనాత్మకతను వెతికి తీయడం గొప్ప విషయం అన్నారు, ఎస్ఎఫ్ఐ సంఘం వారు నిర్వహించే పదవ తరగతి మోడల్ టెస్ట్ పరీక్ష అవకాశాన్ని వినియోగించుకున్న ప్రతి విద్యార్థి మంచి ప్రోత్సాహం లభించిందన్నారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి జిల్లాస్థాయిలో అభినందన సభ నిర్వహించి ప్రైజ్ మనీ బహుమతులు అందజేస్తున్నారన్నారు, ఇలాంటి విద్యార్థుల చైతన్యపరిచే అనేక కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ ఇంకా ముందుకు పోవాలని కోరారు, పదవ తరగతి విద్యార్థులు బోర్డ్ ఎగ్జామ్స్ బాగా రాయలన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, ప్రవీణ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పురుగుల అన్నం తినేదెట్ల

- రెసిడెన్షియల్ హాస్టళ్లపై అధికారుల పర్యవేక్షణ లోపం
- పురుగుల ఆహారం తిని విద్యార్థినుల అవస్థలు
- ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా అధ్యక్షులు జగన్







నవతెలంగాణ- కొల్చారం

నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్యను అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం గురుకుల పాఠశాలలను నిర్మించింది. కానీ ఇది ఎక్కడా అమలు కావడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జగన్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రం కొల్చారంలోని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో పలు సమస్యలపై మాట్లాడారు. పాఠశాల సిబ్బంది మెనూ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పౌష్టికాహారం అందకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని, తాగడానికి మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 600 లకుపైగా విద్యార్థులు ఉంటారని అలాగే డిగ్రీ విద్యార్థినిలు 500లకు పైగా ఉంటారని ఆయన చెప్పారు. విద్యార్థినిలకు పెట్టే ఆహారంలో పురుగులు వస్తున్నాయని ఆరోపించారు. నీళ్ల చారుతో వండడం అలాగే వుడికి వుడకని కూరలతో విద్యార్థినిలు తినలేక పోతున్నారని తెలిపారు. పాఠశాలలో మెనూ పాటించకుండా విద్యార్థులకు ఇష్టానుసారంగా వడ్డిస్తున్నారని అన్నారు. విద్యార్థుల పట్ల పాఠశాల ప్రిన్సిపల్ తగు జాగ్రత్తలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపంతో హాస్టళ్లలో పనితీరు ఇష్టారాజ్యమైందన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని లేనియెడల హాస్టల్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

వీధి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-మెదక్ రూరల్

వీధి కుక్కల పట్ల ప్రజలు అప్రమత్తం ఉండాలని, కుక్క కాటువేస్తే వెంటనే వైద్యం చేయించాలని పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా విజ్ఞప్తి చేశారు. బుధవారం తన ఛాంబర్‌లో జంతు హింస నివారణ కమిటీ సమావేశంలో వీధి కుక్కలు, కోతుల బెడద నివారణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్క కాటు నుంచి స్వీయ రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుక్క కరిస్తే వెంటనే సబ్బుతో గట్టిగా ఒత్తి కడిగి సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి రెబినా వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలని విద్యార్థులకు, ప్రజలకు తెలపాలన్నారు. జంతు జనన నియంత్రణకు మెదక్ పట్టణంలో నిర్మిస్తున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇందులో కోతుల సంరక్షణ కొరకు కూడా సదుపాయాలు కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని తద్వారా ఈ కేంద్రాన్ని జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీలు సద్వినియోగం చేసుకోవడానికి వీలుంటుందని మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారికి సూచించారు. వీధి కుక్కల బెడదను దృష్టిలో ఉంచుకొని చికెన్, మటన్ షాపులు, ఫంక్షన్ హాళ్ల నుంచి వచ్చే వ్యర్థాలను బయట వేయకుండా ఏజెన్సీ నిర్వహకులు తీసుకుపోయేలా పర్యవేక్షించాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి కుక్కలు, కోతులు రాకుండా రవాణా వాహనాలపై నిఘా ఉంచాలని రవాణా, పోలీసు శాఖాధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ వెంకట శైలేష్, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ గౌడ్, డీఈఓ రాధాకిషన్, పశు సంవర్ధక శాఖా అధికారి విజయ శేఖర్ రెడ్డి, సహాయ సంచాలకులు వెంకటయ్య, జిల్లా అటవీ అధికాఆరి రవి ప్రసాద్, ఎస్.బి. ఇన్స్పెక్టర్ నవీన్ బాబు, వాణిజ్య పన్నుల అధికారి రాంచందర్, మునిసిపల్ కమీషనర్లు మోహన్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.


3న నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ ఈ నెల 3న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్యాస్ ధరలను నిరసిస్తూ నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, శివంపేట పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-కొల్చారం : కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కొల్చారం మండలం సంగాయిపేట గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. సంగాయిపేట గ్రామానికి చెందిన మంగలి యాదగిరి (45) మంగళవారం రాత్రి భార్య శేఖమ్మతో కుటుంబ సమస్యలపై గొడవ చేసుకున్నారు. అంతలో మనస్తాపం చెందిన యాదగిరి ఇంటి నుంచి బయటకు వెళ్లి చాలా సేపటికి ఇంటికి తిరిగి రాకపోగా ఇరువురితో కలిసి గాలింపు చేపట్టారు. అప్పటికే యాదగిరి గ్రామ శివారులో గల చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. కుటుంబ కలహాలే ఘటనకు కారణమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న కొల్చారం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసును దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మృతునికి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని చిప్పల్ తుర్తి గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే మదన్ రెడ్డిని నిర్వాకులు లక్ష్మణ్ గౌడ్, సురేష్ గౌడ్ లు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంధ్యారాణి చత్రు నాయక్, సర్పంచులు శ్యామల లక్ష్మణ్ గౌడ్, వెంకటలక్ష్మి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

కల్వర్టు సమస్య తీరింది



- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ పాత చెరువు నిండి అలుగు పారినప్పుడు చెరువు కింద ఉన్న రైతుల పొలాలు నీట మునిగి పంట నష్టం జరిగేది. ఇటీవల ఈ విషయం రైతులు బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో ఆయన గడ దృష్టి తీసుకెళ్ళి కల్వర్టు నిర్మాణానికి రూ.32 లక్షల ఎఫ్డీఆర్ నిధులను మంజూరు చేయించారు. బుధవారం కల్వర్టు పనులను మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సదరు కాంట్రాక్టరుకు పలు సలహాలు సూచనలు చేశారు. కల్వర్టు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు ఎ.అనిల్ తదితరులున్నారు.

కొత్త బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-సిద్దిపేట

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చటానికి సిద్దిపేట కొత్త బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో, లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చింత భాస్కర్ సహకారంతో చలివేంద్రాన్ని ఏసిపి దేవారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో చాలా మందికి ఉపయోగ పడుతుందన్నారు. లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ చింత భాస్కర్ ,రాజు, లయన్స్ క్లబ్ సభ్యులు, డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సంపత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా నిర్మల్ నుంచి వచ్చిన సంపత్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తు బదిలీపై వెళ్లిన రవీందర్ రెడ్డికి మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల ఆధ్వర్యంలో ఆత్మీయ వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు , మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ ఈ 13 నెలలో కమిషనర్ రవీందర్ రెడ్డి ఎన్నో పనులను సునాయాసంగా నిర్వహించారన్నారు. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట కమిషనర్‌గా వస్తానని ఎప్పుడు అనుకోలేదని, మంత్రి హరీశ్‌రావు కృషితో సిద్దిపేట మున్సిపాలిటీకి కమిషనర్‌గా రావడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ , కౌన్సిలర్లు , కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది బదిలీపై వెళ్తున్న రవీందర్ రెడ్డిని, బాధ్యతలు స్వీకరించిన సంపత్ కుమార్ లను ఘనంగా సన్మానించారు.

అందరి సహకారంతో పనిచేస్తా...

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సంపత్ కుమార్ మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు సూచనలు, లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తానన్నారు. చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతో సిద్దిపేట అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు



నవతెలంగాణ-మర్కుక్

కంటి వెలుగుతో ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తుందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇప్పగూడెంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపూర్ణ అంధత్వ నివారణ కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, డా.అశాజ్యోతి, డిఈవో గణేష్, పంచాయతి కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు అంజిరెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు పి.భాస్కర్ రెడ్డి, నాయకులు హనుమంత రెడ్డి, తిరుపతి రెడ్డి, దర్మారెడ్డి, నవీన్ కృష్ణ, అంగన్‌వాడీ టీచర్ నాగమణి, ఎఎన్ఎమ్ సుగుణ, అశావర్కులు వెంకటమ్మ,లక్ష్మీ బాయి, తదితరులున్నారు.

విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-నంగునూరు

వైయస్ఆర్ తెలంగాణ పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక, ఓర్వలేని వారు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ టీపీ మండల కన్వీనర్ యం.డి.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బీఆర్ఎస్ ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారని తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ప్రజాస్వామ్యంలో వారు చేస్తున్న దుర్మార్గపు చేష్టల గురించి పార్టీ అధినేత్రి షర్మిల ఆధ్వర్యంలో మహిళ కమిషనర్, గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారన్నారు. కోర్టు ఆదేశాలతో మళ్ళీ పాదయాత్ర ప్రారంభించడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించడం ఖాయమన్నారు. ఇప్పటికైనా వైయస్ఆర్ తెలంగాణ పార్టీ జోలికి వెళ్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. వైయస్ఆర్ అభిమానుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

మోడల్ స్కూల్‌లో ఎంపీపీ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో గల తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని, వంటశాల గదిని పరిశీలించారు. పాఠశాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. 10, 11 వార్డుల కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్య, నందాల శ్రీజ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సుప్రియ, ఎనగుర్తి సర్పంచ్ గుండ శంకర్, చీకోడ్ ఎంపిటిసి ఎల్ రాంరెడ్డి, ఉపాధ్యాయ బృందం, సిఆర్ పి నవీన్ పలువురు పాల్గొన్నారు.

మర్కుక్‌లో ఎమ్మెల్సీ రఘోతం రెడ్డి ప్రచారం



నవతెలంగాణ-మర్కుక్

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నల్గొండ శాసనమండలి టీఎస్ పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మద్దతుగా ఎమ్మెల్సీ కూర రఘోతం రెడ్డి మర్కుక్‌లో పలు పాఠశాలలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలో పాములపర్తి, మర్కుక్, దామరకుంట, చేబర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఓటర్ స్లిప్ లు అందించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోతం రెడ్డి మాట్లాడుతూ టిటిజేఏసీ బలపరిచిన పిఆర్టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం వెంకట రాజం, మర్కుక్ మండల అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, యన్. లక్ష్మీ నారాయణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు షాబోద్దీన్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ చారి, ప్రధానోపాధ్యాయులు సుగుణకర్, కృష్ణమూర్తి, నాయకులు వైవిఎస్ రెడ్డి, కేశవరెడ్డి, రమణారావు,సురేందర్ రెడ్డి, రమేష్,భ్రమరాంబ, లావణ్య, ఉపాధ్యాయులు తదితరులున్నారు

పెండింగ్ బకాయిల కోసం అంగన్వాడీల 72 గంటల సమ్మె

- 2017 నుంచి పెండింగ్ లో ఉన్న టీఏ, డీఏ లు చెల్లించాలి
- ఐసీడీఎస్ బలోపేతానికి మరింత బడ్జెట్ ను పెంచాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో దుబ్బాకలో 3 రోజుల సమ్మె



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లు, మినీ టీచర్లు, ఆయాల సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి భాస్కర్ ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, వేతనంలో సగం పెన్షన్‌ను అమలు చేయాలని ఆదేశాలిచ్చినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయక పోవడం నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని దుబ్బాక, మిరుదొడ్డి, దౌల్తాబాద్, తొగుట మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్లు, మినీ టీచర్లు, ఆయాలతో కలిసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో 72 గంటల సమ్మెను చేపట్టారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ,2017 నుంచి నేటి వరకు అంగన్వాడీలకు రావాల్సిన టి ఏ,డి ఏ లు పూర్తిగా పెండింగ్ లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనాన్ని రూ.26 వేలను చెల్లించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా కళ్ల తెరిచి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోవు రోజుల్లో దేశవ్యాప్తంగా ఐసిడిఎస్ ఉద్యోగులతో కలిసి "నిరవధిక సమ్మె"కు దిగుతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఎస్ లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడిల్లో ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. మదర్స్ కమిటీలకు చైర్మన్ గా తల్లులను మాత్రమే నియమించాలని గ్రామ సర్పంచులను చైర్మన్ నియమాకం చేసే పద్ధతిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు పద్మ, రమ, విజయ, లక్ష్మి, భూలక్ష్మి, బసవరాని, అనిత, ప్రేమలత, శ్యామల, వీణ, స్వరూప, బాలమణి, భాగ్యలక్ష్మి, స్వరూప, యాదమ్మ మమత, కనకధార, జ్యోతి, బాబాయి, తారా, లక్ష్మి నర్సవ్వ, తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-సిద్దిపేట

పదో తరగతి చదువుతున్న విద్యార్థులు టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకొని, తాము చదువుతున్న అంశాలలో ఏవైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోవడానికి అవకాశం ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి ప్రతిభ పరీక్ష ప్రశ్న పత్రాన్ని ఇందిరానగర్ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి డీఈఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరంతా బాగా చదువుకొని, పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో మొదటి స్థానంలో ఉంచాలని సూచించారు. పదవ తరగతి భవిష్యత్తుకు ఒక పునాది అని అన్నారు. జిల్లావ్యాప్తంగా అత్యధికంగా 10/10 జిపిఏ సంపాదించాలన్నారు. విద్యార్థులలో ఉన్న భయాందోళనలను పోగొట్టడానికి, వారు ఇప్పటివరకు చదివిన అంశాలలో ఏవైనా లోపాలు ఉంటే సరిదిద్దుకోవడానికి ఎస్ఎఫ్ఐ వారు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ దోహదపడుతుందన్నారు. ఇలాంటి పరీక్షలు నిర్వహించినందుకు ఎస్ఎఫ్ఐ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ హై స్కూల్ ఉపాధ్యాయులు మధు, లక్ష్మణ్, ట్రెస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి, పవిత్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్, నాయకులు రాఘవ, రోహిత్ , దత్తు, శ్రావణ్, సంతోష్, ప్రేమ్, మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంలో కంటి వెలుగు శిభిరం ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిభిరాన్ని మండల పరిధిలోని గూడెం గ్రామంలో సర్పంచ్ దేవా రాజశ్రీ బుధవారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిభిరంలో పరీక్షలు నిర్వహించుకోవాలని ఎంపీడీఓ రాము గ్రామస్తులకు సూచించారు. మాజీ ఎఎంసీ చైర్మన్ దేవా శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ సభ్యులు, వైద్య బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు హజరయ్యారు.

జేపీ తండాలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని జేపీ తండా గ్రామంలో గ్రామపంచాయతీ బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్ష చేయించుకోవాలని, ఉచితంగా కంటి పరీక్ష చేసి అవసరం ఉన్నవారికి అద్దాలు, ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడ్ల జ్యోత్స్న నరసింహా రెడ్డి సర్పంచ్ బిక్షపతి నాయక్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డ్ సభ్యులు, వైద్యశాఖ అధికారులు, ఆశాలు, అంగన్వాడీ టీచర్, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

పాములపర్తిలో నాసిరకంగా, నత్త నడకన సీసీ రోడ్డు పనులు

- పట్టించుకోని పై అధికారులు, ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి, పాతూరు గ్రామాలలో రోడ్డు వెడల్పు పనులకుగాను పంచాయతీ రాజ్ నుంచి రూ4.50 కోట్లు మంజూరైయ్యాయి. ఈ రోడ్డు పనులను సాయితేజ కన్‌స్ట్రక్షన్ పనులు ప్రారంభించారు. పాములపర్తి ఎల్లమ్మ దేవాలయం నుంచి గాంధీ చౌక్ వరకు పనులు ప్రారంభించారు. గతంలో వేసిన సీసీ రోడ్డును చిప్పింగ్ చేయకుండానే దాని మీదనే సీసీ రోడ్డు పనులలో సదరు కాంట్రాక్టు నాణ్యత ప్రమాణాలు గాలికి వదులుతూ ఇసుక కలుపకుండా డస్ట్ వాడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల ఐవోసి భవనం కూడ ఈ కాంట్రాక్టరే నిర్మాణం చేపడుతున్నారని ప్రజలు పేర్కొన్నారు. అక్కడ మెటీరియల్ మిగిలినప్పుడల్లా తీసుకువచ్చి సీసీ రోడ్డు నిర్మాణ పనులలో ఉపయోగిస్తున్నారన్నారు. సీసీ రోడ్డు పనులు నత నడకన, నాసిరకంగా చెపడుతున్నట్లు గ్రామస్థులు వాపోయారు. సీసీ రోడ్డు నిర్మించిన వారం రోజులకే పగుళ్ళ వచ్చాయని గ్రామస్థులు తెలిపారు. దీంతో గత నాలుగు రోజుల క్రితం గ్రామస్థులు నాసిరకంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులను అడ్డుకుని పనులను నిలిపి వేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల కోరుతున్నారు.

సీసీ రోడ్డు పనులు నిలిపి వేసిన మాట వాస్తవమే

పాములపర్తి గ్రామంలో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించాము. సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని గ్రామస్థులు నిలిపివేసిన మాట వాస్తవమే. నాణ్యత ప్రమాణాలు పాటించాలని 50 శాతం ఇసుక వాడాలని సదరు కాంట్రాక్టరుకు సూచించాం. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవు.

- పంచాయతీ రాజ్ శాఖ ఏఈ పాషా

మహిళా దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-మర్కుక్

మార్చి 08 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, పెయింటింగ్ పోటీలను సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ నేతృత్వంలో నిర్వహించనున్నట్లు మర్కుక్ ఎస్ఐ వి.హరిశ్ తెలిపారు. బుధవారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, పెయింటింగ్ పోటీలు , నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల బాల,బాలికలు,యువతి యువకులు ఈ పోటీలలో పాల్గొనవచ్చున్నారు. మార్చి 3న మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 09 గంటలకు జరిగే ఈ పోటీలకు నేరుగా పాల్గొనవచ్చున్నారు. మొదటి రెండు స్థానాలు పొందిన బాల బాలికలను ఎంపిక చేసి మార్చి 06 నాడు పోలీస్ కన్వెన్షన్ సెంటర్ సిద్దిపేటలో ఫైనల్ విజయేతలను నిర్ణయించడానికి తిరిగి వ్యాసరచన ఉపన్యాసం పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన బాలికలకు బాలురకు మొదటి, రెండవ బహుమతులు వేర్వేరుగా ప్రదానం చేయనున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల ఉత్సవవంతులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వోను సంప్రదించాలని సూచించారు.

రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, గజ్వేల్ సింగిల్ విండో చైర్మన్ జేజాల వెంకటేశం గౌడ్ అన్నారు. బుధవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్లో శనగలు, పొద్దుతిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశం మేరకు జిల్లా మంత్రి హరీశ్‌రావు ప్రత్యేకమైన చొరవ తీసుకొని ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. బహిరంగ మార్కెట్లో పొద్దుతిరుగుడు విత్తనాలకు ధర తక్కువగా ఉండడం వల్ల రైతులు నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో మంత్రి హరీశ్‌రావు ప్రత్యేకమైన చొరవ తీసుకుని ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించారని అన్నారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ మద్దతు ధరతో రైతుల నుండి నేరుగా సన్ ఫ్లవర్ శనగ గింజల కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గడ ప్రత్యేకాధికారి ముత్యం రెడ్డి, ఎంపీపీ దాసరి అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, ఆత్మకమిటి చైర్మన్ ఊడేం కృష్ణ రెడ్డి, భారస మండల ప్రెసిడెంట్ బెండే మధు, టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, మార్కెట్ సెక్రటరీ జాన్వెస్లీ, ఏడిఏ బాబు నాయక్, వ్యవసాయ అధికారి నాగరాజు, కొన్నే రాజిరెడ్డి, సూపర్వైజర్ మహిపల్, మార్కెట్ ఆత్మకమిటి డైరెక్టర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై బెల్టులు, ఐడి కార్డుల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి ఆదర్శ పాఠశాలలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బత్తుల తిరుపతి సహకారంతో రూ.50 వేల స్వంత ఖర్చులతో సుమారు 530 మంది విద్యార్థులకు టై, బెల్టులు, ఐడి కార్డులను బుధవారం అందజేశారు. రైతుబంధు మండల సమితి అధ్యక్షులు బద్దిపడగ కిష్టారెడ్డి, ఎంపీటీసీ బెదురు తిరుపతి చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు గతంలో సుమారు రూ.50 వేలతో 250 మంది విద్యార్థులకు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి సహకారంతో ఉచితంగా బస్సు పాసులను అందించడం జరిగిందన్నారు. అలాగే 530 మంది నిరుపేద విద్యార్థులకు టై బెల్టులు, ఐడి కార్డులను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల తిరుపతి, మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, ఉపాధ్యాయులు సైదిరెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివి మంచి పేరు తేవాలి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సర్కార్ బడిలో చదువుకుని విద్యార్థులు భవిష్యత్‌లో మంచి ప్రయోజకులు కావాలని పద్మనాభునిపల్లి సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములు అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా స్వయం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పర్శారాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణ నైపుణ్యాన్ని అలవరుచుకుని చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలను అవరోధించాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నత లక్ష్యంతో చదివి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకీరామ్ మాట్లాడుతూ పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి పాఠశాలలో మిగతా తరగతి విద్యార్థులకు విద్యాభ్యాసన చేశారన్నారు. డీఈవోగా ఎం. శ్రావణ్ కుమార్, ఎంఈవోగా ఎం.విశాల్, హెచ్ఎంగా ఎం.బుషేంద్ర, టీచర్లుగా ఆయుషా, రుచిత, విద్య, వైష్ణవి, స్వామి చరణ్, యశ్వంత్, అరుణ్‌లు వారి ప్రతిభతో పాటు చెప్పి అనుభవాలను పంచుకోగా వారికి అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యులత, అనురాధ, సుజాత,శ్యామల, సుమలత, సంజీవ్ రెడ్డి, బాలరాజ్,విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

గుగ్గీల్లలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామంలో ఈజీఎస్ రూ.10 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కును, మత్స్యకారులకు ముదిరాజ్ సొసైటి గుర్తింపు పత్రాలను అందజేశారు. ఎంపీపీ నిర్మల, సర్పంచ్ సీతా లక్ష్మి, ఎఎంసీ చైర్మన్ రాజయ్య, మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీలు మహేందర్ రెడ్డి, మల్లేశం, ఉప సర్పంచ్ తిరుపతి, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు గనపురం తిరుపతి, మోహన్, సుదర్శన్, సంతోష్, మహేశ్, నాయకులు శ్రీనివాస్ గుప్తా, దారం తిరుపతి రెడ్డి, కొంకటి సురేశ్, బామండ్ల లక్ష్మన్, గ్రామస్తులు హజరయ్యారు.

దొంగతనానికి పాల్పడ్డ నిందితుడి అరెస్ట్



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పట్టణ కేంద్రంలోని 19వ వార్డులో ఎంగారి రాజిరెడ్డి ఇంట్లో ఫిబ్రవరి 27న జరిగిన దొంగతనం కేసులో నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ, ఎస్ఐ బత్తుల మహేందర్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో వారు ఈ వివరాలు వెల్లడించారు. బాధితుడు రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబ్బాక ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజీల ఆధారంగా సిద్దిపేటకు చెందిన జంగోని సాయికుమార్ అలియాస్ చింటూ (24) ను పట్టుకొని విచారించగా తానే ఈ దొంగతనానికి పాల్పడినట్టు అంగీకరించాడన్నారు. గతంలోనే నిందితుడిపై సిద్దిపేట వన్-టౌన్ లో- 2, టూ-టౌన్ లో-2, త్రీ-టౌన్ లో- 1, సిద్దిపేట రూరల్ పీఎస్ లో -1 మొత్తంగా 6 కేసులు నమోదై ఉన్నట్లు వెల్లడించారు. నిందితుని వద్ద నుంచి 5 తులాల బంగారం, సుమారుగా 2 కిలోల వరకు వెండిని రికవరీ చేసినట్లు సీఐ కృష్ణ, ఎస్సై మహేందర్ తెలిపారు. నిందితున్ని పట్టుకున్న ఐడి పార్టీ కానిస్టేబుల్ రాంజీ, ఎస్సై మహేందర్‌లను సిఐ కృష్ణ అభినందించారు.

బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-దుబ్బాక

బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమైన గుండవెల్లి ఎల్లారెడ్డిని మాజీ దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పొలబోయిన నారా గౌడ్, ఎనగుర్తి సర్పంచ్ గుండ శంకర్ లు పుష్పగుచ్చం అందించి సన్మానించారు. మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సారధ్యంలో దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఏఎంసీ డైరెక్టర్ మహమ్మద్ ఖలీల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గన్నె భూమిరెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, పలువురు ఉన్నారు.

విద్యుత్ ఉద్యోగుల ధర్నా



నవతెలంగాణ-సిద్దిపేట

పీఆర్‌సీ సాదన కోసం లంచ్ అవర్‌లో సిద్దిపేట విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు తెలంగాణ పవర్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వీరభద్రయ్య , గంగాదర్, సంగం నాయకులు, శ్రీనివాస్ రెడ్డి, హుసేన్, పాండరీ, బాలకిషన్, చంద్రారెడ్డి, శ్రీదర్ రెడ్డి, కుతూబ్ ఉద్దిన్, లిమేష్ , రాంమోహన్, కనకరాజు పాల్గొన్నారు.

చెద్దర్లు పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం కోశాధికారి మర్యాల వాణి వీరేశంల కుమారుడు హితేష్ పుట్టినరోజు సందర్భంగా 22 మంది నిరుపేద మహిళలకు చెద్దరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరేశం, హర్షిత, వి ఎల్ ఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు అభ్యాస దీపికల పంపిణీ



నవతెలంగాణ-చేగుంట

విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాల గురువులకు గురుదక్షిణ ఇవ్వాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండలం రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రభుత్వం అందిస్తున్న అభ్యాస దీపికలను పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలకు,గురువులకు, తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవయ్య, పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ మేకల పరమేష్, విద్యా కమిటీ చైర్మన్ బాలరాజ్, ఉపాధ్యాయులు విజయ, కృష్ణవేణి, రామచంద్ర రెడ్డి, ప్రవీణ్, పాల్గొన్నారు.

స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-పాపన్నపేట



ప్రాథమిక పాఠశాల నాగ్సాన్‌పల్లిలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా డీఈఓగా వసిఫ్, ఎంఈఓగా భార్గవి, హెచ్ఎంగా నాజ్నీన్ వ్యవహరించారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ , ఉపాధ్యాయులు కిషన్, రాజు, సుధారాణి, అన్నపూర్ణ, చంద్రకళ, పాఠశాల చైర్మన్ ఆనంద్ పర్యవేక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొడపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నవీన్ , సురేష్, రాజ్ మనోహర్. హాజరయ్యారు.

డ్రోన్ పరికరం ద్వారా మందుల పిచికారి



నవతెలంగాణ-నిజాంపేట : రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహాయ సహకార సంఘం చైర్మన్ లక్ష్మా గౌడ్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా నస్కల్ గ్రామంలో రైతుల పొలాలలో డ్రోన్ సహాయంతో మందెలరె పిచికారి చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులు డ్రోన్ సహాయంతో తక్కువ సమయంలో తక్కువ పెట్టుబడితో మందులను పిచికారి చేయవచ్చున్నారు. పది నుంచి 20 ఎకరాలు ఉంటే సమాచారం ఇస్తే వచ్చి డ్రోన్ సహకారంతో పిచికారి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రేయాస్ పైలట్ ఉదయ్ కుమార్ వ్యవసాయ యాంత్రీకరణ ప్రతాప్, పైలట్ ఎఫ్ పి ఓ సీ ఒ సురేష్ , చంద్రం మెట్ పాల్గొన్నారు.

నిజాంపేటలో కొవ్వొత్తుల ర్యాలీ

నవతెలంగాణ-నిజాంపేట

గిరిజన ఆడబిడ్డ ధరావత్ ప్రీతి వరంగల్ మెడికల్ కాలేజీలో జరిగిన ఘటనలో మరణించిన ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ సమీపంలో గిరిజన సోదరుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిందుతుడిని ఎంకౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు నగరం గ్రామ సర్పంచ్ గేమ్ సింగ్ నాయక్, నరేందర్ నాయక్, వినోద్ నాయక్, గోపాల్ నాయక్, జగన్ నాయక్, పర్య నాయక్, చక్రి నాయక్, జైపాల్, భాస్కర్ నాయక్, అశోక్ నాయక్, సొసైటీ చైర్మన్ భాపురెడ్డి, మండల బి ఆర్ ఎస్అ ధ్యక్షులు సుధాకర్ రెడ్డి,ఎంపీటీసీ బాల్రెడ్డి, పాల్గొన్నారు.



పెళ్లి నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్‌లో మండల బీఆర్ఎస్ నాయకులు దయాకర్ కూతురు ప్రియాంక పెళ్లి నిశ్చితార్థానికి మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, తిరుమల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, వెంకటాపూర్ సర్పంచ్ అనిల్ కుమార్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ సంపత్, కల్వకుంట పిఏసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగరాజు, మండల బిఆర్ ఎస్ అధ్యక్షులు మావురం రాజు, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ ముత్యాల దేవేశ ధర్మారెడ్డి , మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్ మహిపాల్, నిజాంపేట పిఎసిఎస్, చైర్మన్ బాపురెడ్డి, మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై వెంకటేశం, రెడ్డి శెట్టి రవీందర్, లక్ష్మీ నరసింహులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభ్యాస దీపిక పాఠ్యపుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న అభ్యాస దీపిక పాఠ్య పుస్తకాలను పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్ గ్రామ ఎంపీటీసీ లహరి కిష్టారెడ్డి, వార్డు సభ్యులు మావురంరాజుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022-23 సంవత్సరం చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మంచి ఉత్తీర్ణత సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్టడీ మెటీరియల్స్ ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకొని పదోతరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,చారి, ఆలీ,మంజుల, కవిత, రాధిక పాల్గొన్నారు.

300 రోజులుగా ధర్నా చేస్తున్నా పట్టించుకోవడంలేదు

- ధనికులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- గుట్టుచప్పుడు కాకుండా పట్టాల పంపిణీ
- ముఖ్యమంత్రి నియోజక వర్గంలో నిరుపేదలకు అన్యాయం



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

డబుల్ బెడ్‌రూం పంపిణీని నిజమైన నిరుపేదలకు కాకుండా ధనికులకు పంపిణీ చేసి అర్హులైన పేదలకు అన్యాయం చేశారంటూ గత 300 రోజులుగా ఒక వైపు ధర్నాలు చేస్తుండగా మరో వైపు అధికారులు గతంలో చేపట్టిన డ్రాలో గుర్తించిన వారికి గుట్టు చప్పుడు కాకుండా పట్టాలను పంపిణీ చేపట్టారు. దాంతో నిరుపేదలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగిన సంఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మనోహరాబాద్ మండల కేంద్రంలో జరిగింది. వివరాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు నీడ కల్పించాలనే లక్ష్యంతో డబుల్ బెడ్‌రూం పథకాన్ని తీసుకువచ్చింది. దాంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజక వర్గంలోని మనోహరాబాద్ మండల కేంద్రంలో 72 ఇండ్లను మంజూరు చేసి నిర్మించింది. దాంతో అధికారులు గత సంవత్సరం క్రితం లబ్దిదారుకలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా అందులో 40 ఇండ్లను రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి కేటాయించగా మరో 32 ఇండ్లను పేదలకు కేటాయించి డ్రా పద్దతిలో పంపిణీ చేపట్టారు. దాంతో అర్హులైన పేదలకు ఇండ్లు రాలేదంటూ అప్పటి నుంచి ధర్నాను చేపట్టారు. దాంతో అధికారులు పంపిణీని నిలిపేశారు. కాగా గత రెండు రోజుల క్రితం తూప్రాన్ ఆర్డీవో కార్యాయంలో బీపీఎల్‌లో డ్రాలో గుర్తించి వారికి పంపిణీ చేపట్టారు. అలాగే మిగిలిన ధనికులకు కూడా పంపిణీ చేపడుతున్నట్టు గుర్తించిన పేదలు బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. నిజమైన నిరుపేదలకు న్యాయం చేయడం లేదని, గత 300 రోజులుగా తాము న్యాయం కోసం ధర్నా చేపడుతున్న అధికారులు తమను పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి నియోజక వర్గంలోనే నిజమైన నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేదలను గుర్తించి ఇండ్లను పంపిణీ చేయాలని అలాగే రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి నష్ట పరిహారాన్ని అందించి డబుల్ ఇండ్లను మాత్రం తమకే ఇవ్వాలని, తమకు కనీసం ప్రభుత్వం నుండి వచ్చే మూడు లక్షలతో ఇల్లు కట్టు కుందామన్నా భూమి కూడాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పుస్తె మట్టెల అందజేత



నవతెలంగాణ-సిద్దిపేట

నిరుపేద కుటుంబానికి చెందిన భార్గవి వివాహ సందర్భంగా ఉప్పల పద్మ-కృష్ణమూర్తిల సహకారంతో పుస్తె మట్టెలు, చీర, జమునా రాణి-హనుమంతరావు సహకారంతో వెయ్యి రూపాయలు అందించినట్లు వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తొడుపునూరి కష్ణవేణి , ఆరవపల్లి హరికిరణ్ , కార్యదర్శి చకిలం రవి , పీఆర్వో అయిత శంకర్ , గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం , శేషం గోపీకృష్ణమాచార్యులు, సందీప్, అర్జున్, కృష్ణ, ప్రత్యూష , సింధూజ పాల్గొన్నారు.

144 సర్వే నంబర్ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని గ్రామస్థులకు న్యాయం చేయాలి

- గ్రామస్థుల ఆందోళన

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కాస్రా, సేత్వార్‌లలో ఖారీజ్ ఖాతాగా ఉన్న భూమిని రెవెన్యూ అధికారులు భూమిని రిజిస్ట్రేషన్ చేయడంతో గ్రామ ప్రజలు ఒక్కసారిగా గ్రామ పంచాయితీ ఆవరణలో నిరాహర దీక్షకు దిగిన సంఘటన మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారం మండలంలోని కొండాపూర్ గ్రామంలోని 144 సర్వే నంబర్‌లో 11 ఎకరాల భూమి గతంలో దొరలకు సంబందించిన భూమి ఉంది. కాగా వారు కొన్ని సంవత్సరాల క్రితం భూమిని వదిలేసి హైదరాబాద్‌లో ఉండిపోయారు. అట్టి భూమి కాస్రా, సేత్వార్‌ల ప్రకారం ఖారీజ్ ఖాతాగా నమోదై ఉంది. అలాంటి భూమిని గత సంవత్సరం డిసెంబర్ నెలలో రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ చేశారు. దాంతో విషయం తెలుసుకున్న కొండాపూర్ గ్రామస్థులు బుధవారం స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఖారీజ్ ఖాతాగా ఉన్న భూమి ఎలా రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. గ్రామానికి దగ్గరలో భూమి ఉండడంతో అందులో తమ తాతల కాలం నాటి నుంచి పనులు చేసుకుంటు ఉంటున్నామన్నారు. అందులోనే దేవాలయం, స్కూల్, వాటర్ ప్లాంటు వంటి గ్రామ అవసరాలకు ఉపయోగంగా ఉందని తెలిపారు. అలాంటి భూమి రిజిస్ట్రేషన్ చేసిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారి నుంచి భూమిని ప్రభుత్వం స్వాదీనం చేసుకుని గ్రామ ప్రజలకు ఇండ్ల స్థలాలను ఇవ్వాలని, అలాగే ప్రభుత్వ పథకాలకు ఉపయోగించుకుని గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు.



ప్రభుత్వం తమ వ్యవసాయ భూములను పరిశ్రమల ఏర్పాటుకై తీసుకున్నారని, అలాగే కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వార వచ్చే కాలువలో ఉన్న కాస్త భూములను కోల్పోతున్నామని తమకు ఎలాంటి భూములు లేకుండా పోతున్నాయని కనీసం భూమిలో తమకు ఇంటి స్థలాలనైనా ఇవ్వాలంటూ వారు కోరుతున్నారు. ఈ విషయమై తహశీల్దార్ భిక్షపతిని వివరాణ కోరాగా గత 1958 కంటే ముందు నుండే పట్టాదారులు ఉన్నారని ధరణి రికార్డు ప్రకారం వారి పేరున రిజిస్ట్రేషన్ చేసినట్టు తెలిపారు.

నవతెలంగాణ

నేటి నుంచి ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మహత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పనులపై నేటి నుంచి గ్రామాల్లో సామాజిక తనిఖీ చేస్తున్నట్టు మండల ఏపీఓ రంగారావు తెలిపారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో మూడేండ్లుగా జరిగిన ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య, డబ్బుల చెల్లింపులు, పనులు జరిగిన స్థలాలను సామాజిక 17 టీంలతో తనిఖీ చేయనున్నట్టు ఎస్‌ఆర్పి కొండల్ తెలిపారు.

న్యాల్‌కల్ ఎంపీటీసీ సంగమ్మ మృతి



నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ ఎంపీటీసీ సభ్యురాలు పడకంటి సంగమ్మ(86) బుధవారం మృతి చెందింది. ఎంపీటీసీ అకాల మృతితో మండలంలోని ప్రజా ప్రతిని ధులు, సర్పంచులు, గ్రామస్తులు పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కాగా పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజానీకం మధ్యన కన్నీటి రోదనలతో సంగమ్మ అంత్యక్రియలను నిర్వహించారు.

పకడ్బందీ చర్యలతో ర్యాగింగ్‌ను అరికట్టాలి

నవతెలంగాణ-కొండాపూర్

కళాశాలల్లో పకడ్బందీ చర్యలు చేపట్టి ర్యాగింగ్‌ను పూర్తిగా అరికట్టాలని.. వైద్య విద్యార్థిని ప్రీతీని వేధించి ఆమె ఆత్మహత్యకు కారణమైన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని సంగారెడ్డి జిల్లా ఉమెన్స్ రైట్స్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రీతీ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఆమె మరణానికి కారణమైన నిందితుడికి తగిన శిక్ష వేయాలన్నారు. ఇలాంటి సంఘటనలకు లోనైన ప్రతీ కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకోవాలన్నారు. రోజురోజుకు కళాశాలలో, విశ్వవిద్యాలయంలో చదువుతున్న అమ్మాయిల పైన దాడులు పెరిగిపోతున్న గాని కళాశాల యజమాన్యాలు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు అమ్మాయిల కళాశాలలో, హాస్టల్లో అవగాహన సదస్సులు పెట్టి, ర్యాగింగ్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-వట్‌పల్లి



కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని కంటి చూపును మెరుగుపరచుకోవాలని బీఆర్‌ఎస్ నాయకులు నర్సింలు అన్నారు. మండలంలోని మంచిర్యాల తాండాలో సర్పంచ్ దీప్లనాయకతో కలిసి బుధవారం కంటి వెలుగును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంధత్వ నిర్మూలన కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. పంచాయతీ పరిధిలోని ఆరు తాండాలకు చెందిన ప్రజలు నాలుగు రోజులుగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి వెలుగు సిబ్బంది డాక్టర్ మై అప్తాల్మిక్ స్వర్ణలత, కార్యదర్శి శ్రీకాంత్, గిరిజనులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

సత్వార్ ఫీడర్ పై విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని సత్వార్ సబ్ స్టేషన్‌లో గల పలు గ్రామాల్లో నేడు(గురువారం) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్టు విద్యుత్ శాఖ ఏఈ మహేష్ తెలిపారు. 33కే.వి కొత్త లైను వేస్తున్నందున సత్వార్, చరక్‌పల్లి, మాడ్గి, బూచినెల్లి, బూర్దిపాడ్, తుంకుట గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కాబట్టి వినియోగదారులు సహకరించాలన్నారు.

ఆర్‌ఎంపి డాక్టర్ల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని గుంజేట్టి గ్రామంలో ఆర్‌ఎంపీ డాక్టర్ల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీటీసీ సభ్యుడు దేశెట్టి పాటిల్ చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, బాలరాజ్, మోహిన్, పట్లూర్ ప్రభాకర్ ఉన్నారు.

కొత్త రేషన్ డీలర్ల నియామకం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల పోస్టులను భర్తీ చేసినట్టు డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. వడ్డీ గ్రామానికి ధనరాజ్, కల్ బేమల్‌కు శివకుమార్‌ను ఎంపిక చేసినట్టు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ బావులకు నేడు విద్యుత్ అంతరాయం ఉన్నట్లు విద్యుత్ శాఖ ఏఈలు సుధీర్ బాబు, శ్రీనివాసరావులు తెలిపారు. జనగామ 400 కె.వి మరమ్మతులు ఉన్నందున వ్యవసాయ బావులకు ఉదయం పూట ఇచ్చే త్రీఫేస్ విద్యుత్ సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 వరకు ఇవ్వనున్నట్టు తెలిపారు. వ్యవసాయ బావుల వద్దకు సరఫరా సింగిల్ ఫేస్ ఉంటుందని రైతులు ఎవరు విద్యుత్ మరమ్మతులు చేసుకోరాదని వారు హెచ్చరించారు. విద్యుత్ అంతరాయానికి రైతులు సహకరించాలని కోరారు.

అందరి సహకారంతో మల్లికార్జున ఆలయ నిర్మాణం

- సుమారుగా రూ.70 లక్షల నిధులతో నిర్మాణ పనులు
- అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య



నవతెలంగాణ-జోగిపేట

పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణం పనులు ప్రారంభిస్తున్నామని పట్టణ కురుమ సంఘం గౌరవ అధ్యక్షులు, అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య అన్నారు. మల్లన్న కాలనీలో పున నిర్మాణం చేపడుతున్న మల్లికార్జున ఆలయ పనులకు బుధవారం మునిపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు మీనాక్షి సాయికుమార్‌తో కలిసి ఆయన భూమి పూజ చేశారు. దీనికి ముందు పట్టణ పురోహితులు రమణశర్మ భూమి పూజ ప్రారంభానికి ఆలయ పూజారులతో ప్రత్యేక పూజలు చేయించారు. మల్లికార్జున స్వామికి అభిషేకం, కుంకుమార్చన, వస్త్రాలంకరణ, వంటి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ.. ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఇతర పార్టీల ప్రజా ప్రజా ప్రతినిధులు, కురుమ సంఘం సభ్యుల సహకారంతో ఈ మల్లికార్జున ఆలయ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. ఆలయ నిర్మాణానికి సుమారుగా రూ.70 లక్షల నిధులు ఖర్చు అవుతాయని అంచనా వేస్తున్నామన్నారు. శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి ఆశీస్సులతో ఈ పనులు ప్రారంభించామని, నిధులను సమకూర్చుకొని పనులు త్వరలో పూర్తయ్యేలా కృషి చేస్తున్నామన్నారు. ఆలయ నిర్మాణానికి పట్టణ కురుమ సంఘం సభ్యులు అన్ని విధాల సహకరించాలని ఆయన కోరారు. బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, గౌరై కాపర్ల సంఘం అధ్యక్షులు గూడెం నాగరాజ్, అందోల్ కాంసెన్సీ కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొర్లకాడి మల్లేశం, సభ్యులు నాగరాజు, శివ శంకర్, లక్ష్మణ్, శ్రీశైలం, జోగినాథ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

10.30 దాటినా పాఠశాలకు రాని ప్రధానోపాధ్యాయుడు

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని మంచిర్యాల తాండా ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులకు కలిపి 18 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారందరినీ ఒకే గదిలో ఐదు వరుసలుగా కూర్చోబెట్టి విద్యాబోధన చేస్తున్నారు. కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దిగంబరావ్ బుధవారం రోజున ఉదయం 10:30 గంటలు దాటినా విధులకు హాజరు కాలేదు. అసలు ఆరోజు తాను వస్తున్నారో లేదో కూడా ఇతర ఉపాధ్యాయులకు తెలియని దుస్థితి నెలకొన్నది. కాగా పాఠశాలను నవతెలంగాణ విజిట్ చేసిన అనంతరం 11 గంటలలోపు కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రధానోపాధ్యాయులు బాలయ్యకు.. సదరు ప్రధానోపాధ్యా యుడు ఫోన్ చేసి పాఠశాలకు హాజరు కావడం లేదని, సెలవు తీసుకుంటున్నానని సమాచారం ఇచ్చారు. ఒకవేళ ఉపాధ్యాయుడు సెలవు తీసుకోవాలనుకుంటే ముందే ఒకరోజు ఎందుకు సెలవు పెట్టుకోలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. 10:30 దాటిన తర్వాత కూడా విధులకు వస్తున్నారో, లేదో సంబంధిత ఉపాధ్యాయులకు సమాచారమివ్వక పోవడం ఏంటని మండిపుతున్నారు. ఒకవేళ ఈ విషయాన్ని ఎవరూ గమనించకుంటే.. మరుసటి రోజు పాఠశాలకు వెళ్లి రిజిస్టర్‌లో హాజరు అయినట్టు వేసుకోవడం చాలా పాఠశాలల్లో పరిపాటిగా మారిందని ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా ప్రధానోపాధ్యాయుడు ప్రతీరోజు ఉదయం 11 గంటలకు రావడం, పాఠశాల ముగింపు సమయానికి ముందే వెళ్లిపోవడం జరుగుతున్నదని చాలా విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి.. పాఠశాలలను నిత్యం తనిఖీలు చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రీతి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ జహీరాబాద్

ప్రీతి ఆత్మహత్యకు కారకులైన దుండగులను వెంటనే శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఐద్వా జహీరాబాద్ పట్టణ ఉపాధ్యక్షురాలు శ్వేత అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, దుండగులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సేఫ్టీ పట్ల జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. కఠినంగా శిక్షించకపోవడం సరైనది కాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ నాయకులు లలిత, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

నవతెలంగాణ-చేర్యాల



శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల్లో వరుసగా విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఏఐఎస్బి జిల్లా అధ్యక్షుడు పుల్లని వేణు అన్నారు. శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని అఖిలభారత విద్యార్థి బ్లాక్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద శ్రీ చైతన్య కళాశాల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ మొన్న పిర్జాదిగూడలోని శ్రీ చైతన్య కళాశాలలో రమాదేవి అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోగా.. ఇప్పుడు నార్సింగి కళాశాలలో సాత్విక్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. కనీసం కళాశాల యాజమాన్యం స్పందించి ఆసుపత్రికి తీసుకెళ్లకుండా వార్డెన్ పరారీలో ఉండడం సిగ్గుచేటన్నారు.విద్యార్థుల్లో మానసిక, శరీరకమైన ఒత్తిడి తోపాటు హింసను ప్రేరేపిస్తూ విద్యాభోధన చేయడం వల్ల విద్యార్థులు ఆత్మహత్యలకు పలుపాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి దయాకర్, శివతేజ, రమేష్,కళ్యాణ్, మనిందర్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



గుర్రాల గొంది చెరువు దేశానికి ఆదర్శం

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

గుర్రాల గొంది చెరువు దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని పంజాబ్ రాష్ట్ర అగ్రికల్చర్ యూనివర్సిటీ డైరెక్టర్ మన్మోహన్ జిత్ సింగ్ మరియు శాస్త్రవేత్తలు సంజయ్ సాత్పాట్, అబ్రర్ యూసఫ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మిషన్ కాకతీయ పునరుద్ధరణ లో భాగంగా బుధవారం నారాయణరావుపేట మండలంలోని గుర్రాల గొంది, ఇబ్రహీంపూర్ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంజాబ్ రాష్ట్రంలో నీళ్లు నల్లగా ఉంటాయని.. అంతేకాకుండా అక్కడ చెరువులు, కాలువలు, చెక్ డ్యామ్ లేకపోవడం వల్ల నీళ్లు వృథాగా పోతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం నీళ్లతో రంగనాయక సాగర్, కొండపోచమ్మ ,మల్లన్న సాగర్, డ్యాములు ఏర్పాటు చేసి నీటిని నిలువ చేసి.. స్వచ్ఛమైన నీళ్లతో గ్రామాలలోని చెరువులు కుంటలు నింపడం వల్ల భూగర్భ జలాలు పెరగడంతో బావులు బోర్లు ద్వారా పంట పొలాలకు నీరు అందుతుందన్నారు. దీనివల్ల రైతులకు అన్ని రకాల పంటలు పండించి ఆదాయం దిశలో అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే పేద ప్రజల కు ఉపయోగపడే విధంగా నేరుగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. తెలంగాణ పథకాలు పంజాబ్ రాష్ట్రంలో ప్రవేశపెట్టి అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఈఎన్‌సి హరిరామ్, ఎస్‌ఈ బసవరాజ్, ఈఈ గోపాలకృష్ణ, సర్పంచ్ ఆంజనేయులు, ఎంపిటిసి హరీష్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



ఆటోమేటెడ్ రోబో అవిష్కరణ

నవతెలంగాణ-సిద్దిపేట

సోహమ్ అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ హైదరాబాద్ వారి సౌజన్యంతో సిద్దిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'రోబోటిక్స్ ఇన్ అకడమిక్స్" అనే ప్రోగ్రామ్ ద్వార రోబోటిక్స్ పై శిక్షణ అందిస్తున్నారు. వారిలోని ప్రతిభను, సృజనాత్మకతలను వెలికి తీస్తూ నూతన ఆవిష్కరణలకు బాటలు వేస్తున్నారు. అందులో భాగంగా పాఠశాలలోని 9వ తరగతి. విద్యార్థులు సునీల్, ప్రకాశ్, గైడ్ టీచర్ ఆర్. సందీప్ సూచనలు, సలహాల మేరకు కృషి చేసి 'ఆటోమేటెడ్ రోబో ఇన్ హాస్పిటల్స్' అనే పరికరాన్ని తయారు చేశారు. ఈ పరికరము ద్వార కోవిడ్-19 లాంటి క్లిష్ట పరిస్థితుల్లో హాస్పిటల్స్ వైద్యులు, నర్సులు, అటెండెంట్స్ ఎవరూ రోగి దగ్గరకు వెళ్ళకుండానే ఈ పరికరం ద్వారా మందులు, ఆహార పదార్థాలు, ఇతర వస్తువులను రోగికి అందజేయవచ్చు. ఈ పరికరాన్ని సోహమ్ అకాడమీ వారు ఫిబ్రవరి 28న హైదరాబాద్ లోని గచ్చిబౌలిలో గల నాలెడ్జ్ సిటి లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సోహమ్ అకాడమీ డైరెక్టర్ సహదేవ్ విద్యార్థులను ప్రత్యేక బహుమతితో అభినందించి, సర్టిఫికెట్స్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భగవంతయ్య విద్యార్థులు సునీల్, ప్రకాశ్ లను, గైడ్ టీచర్ సందీప్ ను అభినందిస్తూ, సోహమ్ అకాడమీ వారికి కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో కులవివక్షతను అరికట్టాలి



టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) సంగారెడ్డి మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఐబి నుండి కొత్త బస్టాండ్ వరకు విద్యాసంస్థల్లో జరుగుతున్న కుల వివక్షతను అరికట్టాలని, మెడికో విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యకు, బీటెక్ విద్యార్థిని రక్షిత ఆత్మహత్యకు కారకులైన దుండగులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞానమంజరి మాట్లాడుతూ ఉన్నత విద్యాసంస్థల్లో కుల వివక్షత ఇప్పటికీ విపరీతంగా కొనసాగుతుండడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు బి. అరుణశ్రీ, లీలా కుమారి, కృష్ణంరాజు, సింహాచలం, చందర్ రాథోడ్ నాయకులు కృష్ణ, సుచరిత, దేవేందర్, జగన్మోహన్, మనోహర్, జ్యోతి, మాధవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాట్రియాల పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-రామాయంపేట

విద్యార్థులే ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మండల పరిధిలోని కాట్రియాల ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ప్రతిభ చూపిన వారితో పాటు ఉపాధ్యాయులైన విద్యార్థులందరికీ బహుమతులు అందించారు. డీఈఓగా వి యుగేందర్, ఎంఈఓగా సిహెచ్ రాహుల్ ప్రధానోపాధ్యాయురాలుగా బి మౌనిక, పిఈటీగా వై నందుతో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు చందన, సరిత, శృతి, ప్రమీలలు పాల్గొన్నారు.

విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలి



నవ తెలంగాణ-గజ్వేల్

విద్యార్థినీ విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు. అఖిలభారత జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సైన్స్ డే పురస్కరించుకొని బుదవారం గజ్వేల్‌లోని సాయి జిడిఆర్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జిల్లాస్థాయి మ్యాథమెటిక్స్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు విజ్ఞానంలో ముందుండాలని సూచించారు. క్రీడల్లో రాణించి ఉన్నంత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రమేష్ గౌడ్, ఏబిజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజలింగం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శిలసారం ప్రవీణ్, ఏబిజేఎఫ్ జిల్లా కార్యదర్శి గుడాల శేఖర్,సభ్యులు కృష్ణంరాజు, ఆంజనేయులు, నర్సింలు, సాయి జి డి ఆర్ యాజమాన్యం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

దృష్టిలోప నివారణకే కంటి వెలుగు.



నవతెలంగాణ-గజ్వేల్

దృష్టిలోప నివారణకే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు.. బుధవారం రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని అనంతరావుపల్లి, రాగట్లపల్లి, రంగంపేట గ్రామాల్లో వారు ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు వారికి నాణ్యమైన చికిత్స అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఒక మంచి సంకల్పంతో చేపట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, సింగల్ విండో చైర్మన్ వెంకటేశం గౌడ్. మండల పార్టీ అధ్యక్షులు మధు, సర్పంచ్ మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు



నవతెలంగాణ-రాయపోల్

భక్తులు కొంగుబంగారంగా భావించే ప్రసన్న వీర భద్రస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహణకు రాయపోల్ మండలంలోని వడ్డే పల్లి గ్రామంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం, శుక్రవారం రెండు రోజులు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ సందర్భంగా గురువారం మొదటి రోజు ఉదయం ఆలయ ప్రవేశము, విఘ్నేశ్వరపూజ, పుణ్యా వాచన, అఖండ దీపస్థాపన, మాతృకా, నాంది, అంకురారోపణము, అన్నపూజ, ఆకులపూజ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. గురువారం సాయంకాలం పాన్నసేవ, శ్రీస్వామివారి కళ్యాణము. రాత్రి సుంకు భద్రకాళీ ఆవాహనము, ఆగ్నిగుండము, శ్రీ స్వామివారి రథోత్సవము గెలుపు, ఋత్విక్ సన్మానం ఉంటుంది. అలాగే రెండో రోజు శుక్రవారం రోజున ఉదయం అగ్ని గుండం, శ్రీ స్వామివారి రథోత్సవం గెలుపు, రుత్విక్ సన్మానం, అనంతరం అన్నదాన కార్యక్రమము, సాయంత్రము దోపుసేవ జరుపబడును. ఈ బ్రహ్మోత్సవాలకు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయమును విద్యుత్ కాంతులతో సుందరంగా ముస్తాబు చేయడం జరిగింది...

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

వడ్డేపల్లి సర్పంచ్ బచ్చు చంద్రశేఖర్



ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ ప్రసన్న వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వడ్డే పల్లి,దొడ్ల పల్లి, వీరా రెడ్డి పల్లి, అప్పాయిపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆలయాన్ని పూర్తిగా విద్యు త్ దీపాలతో సుందరంగా ముస్తాబు చేయడం జరిగింద న్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో గల ఓ ప్రైవేట్ హాల్‌లో మండలానికి సంబంధించిన ప్రభుత్వం తరుపున విడుదలైన కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్సీ యదవరెడ్డి , జిల్లా చైర్ పర్సన్ రోజారాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్ ,ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్ సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు నరేష్, ఎంపిటిసి ల ఫోరమ్ మండల అధ్యక్షులు కావ్యాదర్గయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎక్బల్, స్థానిక సర్పంచ్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, కుమార్, మంజుల రమేష్, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు బింగి మల్లేష్,ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్ , స్థానిక ఎంపిటిసి కవిత శ్రీనివాస్ రెడ్డి, లు, నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తిమ్మాయపల్లిలో ఘనంగా నాభిశిల బొడ్రాయి ప్రతిష్ట

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం తిమ్మాయిపల్లి, భాషా గూడెం గ్రామాల్లో జరుగుతున్న నాభి శిల బొడ్రాయి కార్యక్రమంలో భాగంగా చివరి రోజు బొడ్రాయి ప్రతిష్ట, రేణుక ఎల్లమ్మ ప్రతిష్ట , తిమ్మాయిపల్లి హనుమాన్ దేవాలయంలో నవగ్రహాల ప్రతిష్ట, మధిర గ్రామం భాషా గూడెంలో ఆంజనేయస్వామి నవగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు విజయవంతంగా పురోహితులు వేదమంత్రాలతో ప్రతిష్ట చేశారు. ముఖ్య అతిథులుగా నంగునూరు మాజీ ఎంపీపీ జప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర రైతు ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, సోసైటీ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, ఎంపీటీసీ తిరుపతి, సర్పంచ్ పాకాల కల్పన బాబు తదితరులు పాల్గొని నాభిశీల బొడ్రాయిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ , బొడ్రాయి కమిటీ సభ్యులు, అదేవిధంగా బొడ్రాయి కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ సన్మానించారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం బొడ్రాయికి మొత్తం కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లత కృష్ణ, ఉపసర్పంచ్ రాజు, మాజీ సర్పంచ్ మాల్యాల నర్సింలు, బొడ్రాయి కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి నాయక్‌కు ఘన నివాళులు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూర్ మండలంలోని పాలమాకుల గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బద్ధిపడగ గ్రామపంచాయతీ పరిధిలోని ఊర తండ గిరిజనుల ఆధ్వర్యంలో డాక్టర్ ధరావత్ ప్రీతి నాయక్ ఘనంగా నివాళులు అర్పించారు. కాకతీయ మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిని అదే కాలేజ్ సీనియర్ విద్యార్థి మహమ్మద్ సైఫ్ ర్యాగింగ్ చేసి మానసికంగా ఒత్తిడి తీసు కొచ్చి నందున ఆవిద్యార్థిని ఆత్మహత్య చేసుకుందన్నారు. దీనికి కాకతీయ మెడికల్ కాలేజీ యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమన్నారు. నిందితుడిని సైకో సైఫ్ ను కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా నాయకులు ఏటి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో ప్రీతికీ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ, గిరిజన సంఘాల నాయకులుపాల్గొన్నారు.

టీఎస్‌యుటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యరిని గెలిపిద్దాం

నవతెలంగాణ-జగదేవపూర్



మహబూబ్ నగర్-రంగారెడ్డి - హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీ ఎస్ యు టీ ఎఫ్ బలపరచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఉపాధ్యాయుల పక్షాన ప్రశ్నించే గొంతుకను మండలికి పంపించాల్సిన అవసరం ఉందని అందుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని రాష్ట్ర కోశాధికారి లక్ష్మా రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున జగదేవపూర్ మండలంలోని వివిధ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి టీ. లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ విద్యారంగం నిర్లక్ష్యానికి గురవడంతో గత 8 సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలి అహ్మద్, జిల్లా కార్యదర్శులు జి. వెంకట్ కిరణ్,సుధాకర్,నాయకులు రాంచంద్రం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం



నవతెలంగాణ-తొగుట

గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని సర్పంచ్ కుంభం శారదా రఘోత్తమ్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బండారు పల్లి గ్రామం లో ఎస్సీ కాలనీలో సీసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ సుమలత కనకయ్య,పంచా యతీ కార్యదర్శి అశ్విని,వార్డ్ సభ్యులు,ఆత్మ కమి టీ డైరెక్టర్ కొమిరి సతీష్, టిఆర్ఎస్ నాయకులు కోల శ్రీనివాస్, కోల వెంకట స్వామి, కోల శీను, గంధం రాజిరెడ్డి, బిక్షపతి, నర్సింలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం జగదేవపూర్ పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి జన్మదిన వేడుకల నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కాట్ చేశారు. తిగుల్ యువ నాయకులు రామ్ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చంద్రశేఖర్ గుప్తా రమేష్, రాజు, జహంగీర్, అలిరాజ్ పెట్ట ఎంపీటీసీ రమ్య రమేష్,కో అప్షన్ ఎక్బల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ,మండల యూత్ అధ్యక్షుడు రాజు గౌడ్ , నాచారం దేవాలయం డైరెక్టర్ నాగరాజు,నర్సన్న పేట సర్పంచ్ మంజుల రాజిరెడ్డి,పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య,మాజీ సర్పంచ్ కరుణాకర్ మండల నాయకులు శ్రీశైలం, నరేష్, మల్లేశం, ఆంజనేయులు మహేష్, కరుణాకర్, రాము, రామచంద్రం, సంతోష్ రెడ్డి .పరమేశ్వర్, భాను, ఐలయ్య పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన జెడ్పిటిసి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న ఏడబోయిన రజిని తిరుపతి రెడ్డిని బుధవారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో అక్కన్నపేట జెడ్పిటిసి భూక్య మంగా శ్రీనివాస్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బ తండ సర్పంచ్ రాజు, డాక్టర్ ధర్మ , అక్కన్నపేట మండల బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సత్యం నాయక్, సీనియర్ ఫిజియోథెరపిస్టు రాజు, శీను నాయక్ పాల్గొన్నారు.

పేదలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

కౌన్సిలర్ చందన రవీందర్



నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని కౌన్సిలర్ చందన రవీందర్ అన్నారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞా పూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డుకు చెందిన గచ్చుబాయి నిర్మల మంజూరైన రూ. 60 వేల చెక్కును ఆమె కుటుంబ సబ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమములో స్థానిక వార్డ్ ప్రెసిడెంట్ పిట్ల కుమార్, మహేష్ గౌడ్, వెంకటేశం, శ్రీధర్,మధు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ బాల కుమార్ వున్నారు.

జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణి



నవ తెలంగాణ-గజ్వేల్

మున్సిపల్ పరిధిలోని సంగుపల్లిలో బుధవారం జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమాన్ని కౌన్సిలర్లు రజిత గౌడ్ , కూరాకుల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్య శాఖ ఏడి డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ నట్టల నివారణ మందు వేయడంతో గొర్రెలు , మేకల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. పశువైద్య సిబ్బంది రమేష్ , హాజీ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ విభాగం జిల్లా చైర్మన్‌గా శ్రవణ్ కుమార్



నవ తెలంగాణ - సిద్దిపేట

ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ విభాగం జిల్లా చైర్మన్ గా బెజ్జంకి మండలం చీలాపూర్ గ్రామానికి చెందిన శ్రవణ్ కుమార్ నియమితులయ్యారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి, ఆర్టిఐ విభాగం రాష్ట్ర అధ్యక్షులు సల్ల నరేష్ సూచన మేరకు జాతీయ ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ విభాగం చైర్మన్ అనిల్ కుమార్ మీనా తనను జిల్లా చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, సిద్దిపేట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూముకుంటా నర్సారెడ్డి, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదర్శ విద్యాలయంలో కంటి వెలుగు కేంద్రం ప్రారంభం



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 14 వ వార్డులో గల ఆదర్శ విద్యాలయంలో కంటి వెలుగు కేంద్రం గురువారం ప్రారంభించబడుతుందని, వార్డు ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కౌన్సిలర్ ఆస యాదగిరి కోరారు.

చైతన్య విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు కారణం అవుతున్న శ్రీచైతన్య విద్య సంస్థలను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనీ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యానాథ్ ప్రభుత్వానికి కోరారు. బుధవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల ముందు ఆందోళన నిర్వహించి, దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్సింగి శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సర విద్యార్థి సాత్విక్ యాజమాన్యం వేదింపులకు,ఒత్తిడికి తట్టుకోలేక నిన్న ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్, సహాయ కార్యదర్శి ప్రదీప్, సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ప్రణయ్ కుమార్, ఇంజనీరింగ్ వింగ్ జిల్లా కన్వీనర్ సాయి కార్తిక్, నాయకులు కార్తికేయన్, శ్రీధర్ పాల్గొన్నారు.

మూడు రోజులపాటు సీతారామ ఉత్సవాలు



నవతెలంగాణ -గజ్వేల్

మార్చి 11,12,13 తేదీలలో సీతారామ ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆలయ ప్రతిష్టాపన జరుగుతుందని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు నర్సింగరావు తెలిపారు. బుధవారం దేవాలయం వద్ద ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. అత్యంత పురాతనమైన సీతారామ ఉమ మహేశ్వర ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు, శివకుమార్ , నవీన్,, నేతి శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, అత్తేలి శ్రీనివాస్, గోలి సంతోష్ ,తోట బిక్షపతి , ప్రభాకర్ ,తూం శ్రీధర్ , కుమార్, మహేందర్, భక్తులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు



నవ తెలంగాణ -గజ్వేల్

మాదిగల అమరవీరుల దినోత్సవాన్ని ప్రతి ఏటా ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అసువులు బాసిన మాదిగ అమరవీలకు నివాళులర్పిస్తున్నామని ఎమ్మార్పీఎస్ నాయకులు మైసా రాములు, గజ్వేల్ ఇంచార్జి రమేష్, ఆంజనేయులు అన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో అమరవీరుల దినోత్సవం మాదిగ అమరవీరుల చిత్ర పఠాలకు పూల మాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగం, నర్సింలు, అశోక్,వేణు, సుధాకర్, రాజు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఎంతో అండ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని పందిల్ల, పొట్లపల్లి గ్రామాలలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపింణి చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు తోడేటి రమేష్, దేవసాని సుశీల , బిఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ మండల అధ్యక్షులు వంగ వెంకట్ రాంరెడ్డి, కో ఆప్షన్ మేంబర్ సలీం, అనిల్ గౌడ్, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సకాట సీడ్స్ వారి స్వీట్ కార్న్‌పై అవగాహన సదస్సు



నవతెలంగాణ ములుగు

ములుగు మండల కేంద్రంలో బుధవారం రోజున సకాట సీడ్స్ వారి స్వీట్ కార్న్ స్వీట్ క్వీన్ 0174 పైన శ్రీ బట్టు ఎలేందర్ రెడ్డి వ్యవసాయ పొలంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. సకాట కంపెనీ ప్రతినిధి సంపత్ కుమార్ మాట్లాడుతూ, సకాట వారి స్వీట్ క్వీన్ 0174 అనురకం 70 నుంచి 75 రోజులలో కోతకు వచ్చి 600 గ్రాముల నుంచి 700 గ్రాముల వరకు వస్తుందని,ఈ స్వీట్ క్వీన్ 0174 అనురకం సంవత్సరం పొడువున విత్తుకోవచ్చని పేర్కొన్నారు. రైతు ఎలేందర్ రెడ్డి మాట్లాడుతూ, సకాట వారి స్వీట్ క్వీన్ తక్కువ కాలంలో కోతకు వచ్చి మంచి ఆకుపచ్చ ఆకారం కలిగి,మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ రకంలో 40% వరకు రెండు కంకులు కలిగిఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిబిల్ స్టేషన్ డీలర్స్ మరియు ములుగు మండల రైతులు పాల్గొన్నారు..

పౌష్టిక ఆహారంతో ఆరోగ్యం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : పౌష్టిక ఆహారంతో ఆరోగ్యంగా ఉంటారని కౌన్సిలర్ లు బొజ్జ హరీష్, దొడ్డి శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని 19వ వార్డు అంగనివాడి కేంద్రం లో బాలింతలకు ,గర్భిణులకు పోషక పదార్థాల పంపిణీ చేశారు. పాలు,గుడ్లు, బాలమృతం తో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్ వాడి టీచర్ సునీత, అయా శంతవ్వ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-రాయపోల్ : రైతులు పండించిన పంటలు విక్రయించడానికి ఇబ్బందులు పడద్దని రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏఎంసీ చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని రైతులందరూ వారు పండించిన పొద్దుతిరుగుడు శనిగలు పంటను విక్రయించడానికి గజ్వేల్ మార్కెట్ యార్డ్‌లో మంత్రులు నిరంజన్ రెడ్డి,మంత్రి, హరీశ్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది రైతులు దళారులకు నమ్మి మోసపోకుండా ప్రభుత్వం అందించి గిట్టుబాటు మద్దతు ధరగా 6400 రూపాయలకు ప్రొద్దుతిరుగుడు, శనిగలు 5330 రూపాయలు నిర్ణయం జరిగింది.రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా గజ్వేల్ మార్కెట్ యార్డ్ లో పంటలను విక్రయించి లాభాలు పొందాలని సూచించారు.

పేద ప్రజల కోసం ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్

నిరుపేద కుటుంబానికి రూ 50 వేల ఆర్థిక సహాయం

ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

పేద ప్రజల కోసం ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఏర్పాటు చేశానని చైర్మన్ చక్రధర్ గౌడ్ అన్నారు బుధవారం నారాయణరావుపేట మండల పరిధిలోని బంజేరుపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహమ్మద్ గుడు కుటుంబాన్ని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ 50 వేల ఆర్థిక సాయంతోపాటు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ కులమతాలకు





అతీతంగా కష్టాలలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా పని చేస్తుంది అని చెప్పారు. ఎక్కడ పేదరికంతో ఇబ్బందులు పడుతున్న వారికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి తన వంతు కృషి చేస్తానన్నారు. డైరెక్టర్ ఆరోశిఖ రెడ్డి , ప్రతినిధులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు